Visakha Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

హారిక, హాసిని
కేటరింగ్ & కుకింగ్
బ్రాహ్మణ భోజనాలు
అతి తక్కువ ధరలకే లభించును
All Function Catering (Veg) Order Taken
ప్రొప్రైటర్ : సంతోష్ కుమార్
Ph : 8985488221
9014911305
పెదగదిలి, సింహగిరి కోలని, విశాఖపట్నం

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 194 విశాఖపట్నం, 15 మే 2024 బుధవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## వారణాసిలో ప్రధాని మోదీ నామినేషన్
## హాజరైన చంద్రబాబు, పవన్ కల్యాణ్





ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉత్తరప్రదేశ్‌లోని వారణాసి లోక్ సభ స్థానానికి నామినేషన్ దాఖలు చేశారు. మోదీ నామినేషన్ కార్యక్రమంలో ఎన్డీఏ నేతలు, బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొన్నారు. కాగా.. వారణాసిలో నామినేషన్‌కు ముందు ప్రధాని మోదీ కాలభైరవ ఆలయంలో పూజలు చేశారు. తొలుత గంగాతీరంలోని దశాశ్వమేధ ఘాట్‌లో పూజలు చేశారు. అనంతరం హారతి ఇచ్చారు. దశాశ్వమేధ ఘాట్ నుంచి నమోఘాట్‌కు చేరుకుని మోదీ పూజలు చేశారు. అక్కడినుంచి కాలభైరవ ఆలయానికి ప్రధాని మోదీ వెళ్లారు. అక్కడ పూజలు చేసిన అనంతరం మోదీ కలెక్టరేట్ కార్యాలయానికి చేరుకుని వరుసగా మూడోసారి వారణాసి లోక్‌సభ స్థానానికి నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ హాజరయ్యారు.

ప్రధాని మోదీ తొలుత 2014, ఆ తర్వాత 2019లో భారీ మెజార్టీ (మిగతా 2లో)

## ఏపీలో 81 శాతం పోలింగ్ నమోదయ్యే అవకాశం



అమరావతి: రాష్ట్రంలోని కొన్ని చోట్ల రాత్రి 2 గంటల వరకూ పోలింగ్ కొనసాగినట్లు ఏపీ ఎన్నికల ప్రధానాధికారి ముకేశ్‌కుమార్ మీనా వెల్లడించారు. సోమవారం రాత్రి 12 గంటల వరకు దాదాపు 78.25శాతం పోలింగ్ నమోదైందని తెలిపారు. 1.2శాతం పోస్టల్ బ్యాలెట్‌తో కలిపి మొత్తం 79.4శాతం ఓటింగ్ నమోదయ్యే అవకాశం ఉందని చెప్పారు. పూర్తి వివరాలు వస్తాయన్నారు.

సుమారు 81 శాతం పోలింగ్ నమోదవ్వొచ్చని అంచనా వేస్తున్నామని తెలిపారు. 2019 ఎన్నికల్లో 79.2శాతం పోలింగ్ నమోదైందని గుర్తు చేసిన ఆయన.. 0.6శాతం పోస్టల్ బ్యాలెట్‌తో కలిపి మొత్తం 79.8 శాతం నమోదైందని అన్నారు.

మరోవైపు జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ పోటీ చేసిన కాకినాడ జిల్లా పిఠాపురం నియోజక వర్గంలో 86.87 శాతం పోలింగ్ నమోదైంది. పురుషులు 1,03,604 మంది, మహిళలు 1,01,762 మంది, ఇతరులు ముగ్గురు ఓట్లు వేశారు. మొత్తం 2,36,409 ఓట్లకు గానూ 2,05,369 ఓట్లు పోలయ్యాయి.

## మంత్రి బుగ్గన సహా 30 మందిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు



బేతంచర్ల: ఏపీ మంత్రి, డోన్ వైకాపా అభ్యర్థి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డిపై కేసు నమోదైంది. ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో స్వతంత్ర అభ్యర్థి పీఎన్ బాబు కారుపై బుగ్గన అనుచరులు దాడికి పాల్పడ్డారు. తనను కులం పేరుతో దూషించి ఇనుపరాడ్లులతో కారు అద్దాలను పగులగొట్టారని పీఎన్ బాబు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో బుగ్గనతో పాటు నగర పంచాయతీ ఛైర్మన్ చలంరెడ్డి, నాయకులు నాగరాజు, నాగేశ్వరరావు, మరో 30 మంది బుగ్గన అనుచరులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు (మిగతా 2లో)

## ఢిల్లీ మద్యం కేసులో ఆమ్‌ఆద్మీ పార్టీ కూడా ముద్దాయే

దిల్లీ: దిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఆమ్‌ఆద్మీపార్టీ పేరును నిందితుల జాబితాలో చేర్చనున్నట్లు దిల్లీ హైకోర్టుకు ఈడీ వెల్లడించింది. ఇదే జరిగితే.. ఈ దర్యాప్తు సంస్థ చరిత్రలో తొలిసారి ఓ జాతీయ పార్టీ పేరును నిందితులుగా ప్రస్తావించినట్లవుతుంది. ఆప్ నేత, దిల్లీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోదియా బెయిల్ పిటిషన్‌పై జరిగిన విచారణలో భాగంగా.. ఈ కేసులో అనుబంధ ఛార్జిషీట్ దాఖలు చేస్తామని, అందులో పార్టీ పేరు ఉంటుందని ఈడీ తెలిపింది.

మద్యం కుంభకోణంలో ప్రధాన లబ్ధిదారు



ఆమ్‌ఆద్మీ పార్టీ అయినప్పుడు.. ఆ పేరును నిందితుల జాబితాలో ఎందుకు చేర్చలేదని గతేడాది అక్టోబర్‌లో సుప్రీంకోర్టు ప్రశ్నించింది. ఆ నేపథ్యంలో ఈడీ దీనిపై కసరత్తు ప్రారంభించింది. దిల్లీ లిక్కర్ స్కామ్‌లో వివిధ వ్యక్తుల నుంచి అందిన రూ.100 కోట్ల ముడుపులను ఆప్.. 2022 గోవా అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి వినియోగించిందని ఈడీ ఆరోపించింది. తాజాగా సిసోదియా బెయిల్‌ను వ్యతిరేకిస్తూ.. అనుబంధ ఛార్జిషీట్ గురించి ప్రస్తావించింది.

సార్వత్రిక ఎన్నికలు (మిగతా 2లో)

## దోమల నివారణకు చర్యలు



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): బుధవారం నుండి మొదటి విడత దోమల మందు పిచికారీ(స్ప్రేయింగ్) జిల్లాలో నిర్వహించడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె. విజయపార్వతి తెలిపారు. వైద్యాధికారులు,వైద్య సిబ్బందికి ఆరోగ్య కార్యాలయం నుండి మంగళవారం జూమ్ ద్వారా సమావేశం నిర్వహించారు. డాక్టర్ విజయపార్వతి మాట్లాడుతూ ఈ నెల 15 వ తేది నుండి మలేరియా ప్రభావిత గ్రామాల్లో దోమల నివారణ మందు ఇంటింటికీ స్ప్రేయింగ్ చేయించడం జరుగుతుందని వచ్చే నెల ఆఖరి వరకు కొనసాగుతుందన్నారు. స్ప్రేయింగ్ కార్యక్రమంలో పిహెచ్సి వైద్యాధికారులు చొరవ తీసుకొని సంబంధిత శాఖలతో సమన్వయం చేస్తూ ఆ యా గ్రామాల్లో శత శాతం స్ప్రేయింగ్ జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు.ప్రజలకు స్ప్రేయింగ్ నిర్వహణపై కనీసం రెండు,మూడు రోజులు ముందుగానే సమాచారం ఇవ్వాలన్నారు. స్ప్రేయింగ్ ప్రాముఖ్యత పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

జిల్లా మలేరియా అధికారి(డిఎంఓ) డాక్టర్ టి. జగన్ మోహనరావు మాట్లాడుతూ జిల్లా లో స్ప్రేయింగ్ కొరకు ఎంపిక కాబడిన 401 గ్రామాల్లో ముందుగా వేసిన ప్రణాళిక ప్రకారం ఇంటింటికీ ఐఆర్ఎస్ స్ప్రేయింగ్ నిర్వహిస్తున్నామన్నారు.ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ ఉంటుందని క్షేత్ర స్థాయి సిబ్బందితో సమర్థవంతంగా నిర్వహించి జిల్లాలో మలేరియా నియంత్రణకు కృషి చేయాలన్నారు.

## కూటమిదే విజయం : జనసేన అభ్యర్థి కొణతాల



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): సోమవారం జరిగిన ఎన్నికల్లో ప్రజలు మద్దతుతో కూటమి ఘనవిజయం సాధించడం ఖాయమని మాజీ మంత్రి జనసేన టీడిపి బిజెపి ఉమ్మడి అనకాపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి కొణతాల రామకృష్ణ అన్నారు. స్థానిక రింగ్ రోడ్ లోని జనసేన పార్టీ కార్యాలయంలో స్థానిక విలేకరులతో మంగళ వారం ఆయన మాట్లాడుతూ మార్పు రావాలని బహిరంగంగా ప్రజలు జనసేన టిడిపి బిజెపి కూటమికి మద్దతు తెలియజేశారని చెప్పారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓట్లు వేశారన్నారని రాత్రి ఒంటిగంట వరకు పోలింగ్ బూత్ లలో ఉండి ఓటింగ్ లో పాల్గొన్నారంటే ప్రజలు తీర్పు ఏ విధంగా ఉండబోతుందో ఊహించవచ్చు అన్నారు.అనకాపల్లి జనసేన టిడిపి బిజెపి కూటమి అభ్యర్థిగా పోటీ చేసిన తనకు మద్దతు తెలియజేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజల ఆకాంక్షల మేరకు సంక్షేమం అభివృద్ధి అందించడానికి రానున్న ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రజల ఆశీస్సులతో కూటమి అధికారంలోకి రాబోవుతుందనేది ఈ ఎన్నికలలో స్పష్టమైందని అన్నారు. అనకాపల్లిలో 79.8% ఓట్లు నమోదు అయ్యాయని పోస్టల్ బ్యాలెట్లు కలిపి ఫలితాలు జూన్ 4 న వెలువడనున్నాయని తెలిపారు. మూడో సారి మోడీ ప్రభుత్వం అధికారంలోకి రానుందని చంద్రబాబు ముఖ్యమంత్రి కావటం ఖాయమని పదేళ్లుగా పవన్ కళ్యాణ్ ప్రజా జీవితంలో ఉంటూ చేసిన పోరాటాలకు ఫలితం దక్కనుంది అన్నారు.బీజేపీ జనసేన టిడిపి కలిసి సంఘటితంగా చేసిన పోరాటాలు సత్ఫలితాలు ఇచ్చాయన్నారు. పట్టణ టిడిపి అధ్యక్షుడు డాక్టర్ కె.కె.వి.ఎ. నారాయణరావు మాట్లాడుతూ మొదట్లో భయపడినప్పటికీ రామకృష్ణ వంటి వ్యక్తులను అభ్యర్థిగా నిర్ణయించడం వల్ల ఎటువంటి ఇబ్బంది కలగలేదన్నారు. సమన్వయంతో పోల్ మేనేజ్మెంట్ సజావుగా సాగిందన్నారు. వివాదం లేకుండా బిజెపి జనసేన టిడిపి కూటమి కార్యకర్తలు నాయకులు పనిచేశారన్నారు. ఈ సమావేశంలో బొడ్డేడ జోగినాయుడు , శ్రీరామదాసు గోవింద , యువ నాయకులు కాండ్రేగుల శ్రీరామ్ , తాడి రామకృష్ణ , మంగా ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## విశాఖలోనే జగన్ సీఎంగా ప్రమాణ స్వీకారం : బొత్స

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రాష్ట్రంలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. రాష్ట్రం అంతా వైసిపి ఫ్యాన్ గాలి వీచింది. జగన్ సంక్షేమం, అభివృద్ధి చేశారు. మహిళలు 74 శాతం మంది పలు పథకాల్లో లబ్ధి పొందారు మళ్లి వైసిపి కి పెద్ద ఎత్తున ఓట్లు వేశారు. జగన్ పది కాలాలు వుండాలి అని తీర్పు చెప్పారు. టీడీపీ ఎన్నో అబద్ధాలు చెప్పింది మోసాలు చేసింది పథకాలు ఆపించారు. ప్రజా జీవితంలో నిజాయితీ ముఖ్యం. వైసిపి గెలుపు ఖాయం విశాఖలో సీఎం జగన్ ప్రమాణ స్వీకారం చేస్తారు. విశాఖ అభివృద్ధికి కట్టుబడి వున్నాం. కూటమి ప్రలోభాలకు లొంగకుండా ప్రజలు వైసిపి కి ఓట్లు వేశారు. కూటమి సామ దాన దండోపా యాలు సృష్టించారు. చివరకు టీడీపీ తాను వైసిపి కి రాజీనామా చేస్తున్నట్టు సోషల్



మీడియాలో ప్రచారం చేశారు. జగన్ చేసేదే చెప్పారు. రైతులు, పేదలు సంక్షేమం కోసమే సీఎం జగన్ పని చేశారు. మంచి చేశాను అని నమ్మితేనే ఓటు వేయండి అని చెప్పిన ఏకైక సీఎం జగన్ అన్నారు. టీడీపీ హయాంలో జన్మ భూమి కమిటీ అవినీతి నిర్మూలనకు సచివాలయం వ్యవస్థ తీసుకు వచ్చారు. దేశానికే వాలంటీర్ వ్యవస్థ దిక్సూచి.

రానున్న రోజుల్లో కూటమి ఎంత రెచ్చగొట్టినా సంయమనం పాటించాలని సూచించారు.

**టీడీపీ దే కుటుంబ పాలన**

ఈ వీ ఎం ల మీద కూటమి ఎం పి అభ్యర్థి భరత్ అవగాహన లేకుండా వ్యాఖ్యలు చేశారు. జగన్ కు వున్న నమ్మకమే వై నాట్ 175 అన్న నినాదం సరైనదే. కేంద్రంలో బీజేపీ కి వైసిపి గతంలో అంశాల వారీగా మాత్రమే మద్దతు ఇచ్చింది.

గత 35 రోజులుగా ఎన్నికల ప్రచారం చేశాం. ఎన్నికల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనడం చైతన్యానికి చిహ్నాం. ఇది శుభ పరిణామం. సిఎం జగన్ విజయం ఖాయం. వైసిపి మేని ఫెస్టో హామీలు అమలు కి వైసిపి కట్టుబడి వుంది.

సిఎం జగన్ నాయకత్వంలో పథకాలు అమలు చూసిన ప్రజలు మళ్ళీ జగన్ నే కోరుకుంటున్నారు. ఎన్నికల్లో ప్రజలు పెద్ద ఎత్తున ఓట్లు వేశారు. జూన్ 4 న వైసిపి విజయం ఖాయం. మీడియా సమావేశంలో ఎస్ కోట వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కడు బండి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ఓటమికి భయపడిన పిరికిపందలే పులివర్తి నానిపై దాడికి కారకులు: చంద్రబాబు



చంద్రగిరి టీడీపీ అభ్యర్థి పులివర్తి నానిపై తిరుపతిలో వైసీపీ శ్రేణులు దాడికి పాల్పడడం పట్ల టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు తీవ్రస్థాయిలో స్పందించారు. ఓటమికి భయపడిన పిరికిపందలే ఈ దాడికి కారకులు అని మండిపడ్డారు. తిరుపతిలో పులివర్తి నానిపై వైసీపీ గూండాల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నానని పేర్కొన్నారు.

స్ట్రాంగ్ రూమ్ ఉన్న పద్మావతి మహిళా యూనివర్సిటీలో 150 మంది వైసీపీ రౌడీలు కత్తులు, రాడ్లతో స్వైరవిహారం చేస్తుంటే ఓటర్ల తీర్పుకు రక్షణ ఏది? అని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.

"నిన్న పోలింగ్ రోజున కూడా హింసకు పాల్పడ్డారు. పోలింగ్ తర్వాత కూడా దాడులు చేస్తున్నారు. పోలింగ్ అనంతరం దాడులను నివారించడంలోనూ... ప్రజలకు, ప్రతిపక్ష నేతలకు భద్రత కల్పించడంలోనూ పోలీసులు విఫలం అవుతున్నారు" అంటూ చంద్రబాబు ధ్వజమెత్తారు.

మరోవైపున మాచర్లలోనూ ఇప్పుడూ హింసాత్మక ఘటనలు జరుగుతున్నాయని వెల్లడించారు. తాడిపత్రిలోనూ నిరాటంకంగా దాడులు జరుగుతున్నాయని, లా అండ్ ఆర్డర్ పరిరక్షణ విషయంలో పోలీసుల తీరు సరిగా లేదని విమర్శించారు. ఎన్నికల సంఘం, డీజీపీ, ఎస్పీలు దీనిపై తక్షణ చర్యలు తీసుకోవాలని చంద్రబాబు కోరారు.

## గాయత్రీ కళాశాలలో "అఫిన్ ఎటికెట్ ఘర్ బేటరే పబ్లిక్ రిలేషన్స్"పై సదస్సు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** స్థానిక ఋషికొండ గాయత్రి కళాశాల ఇంజనీరింగ్, బిఎస్‌హెచ్ డిపార్టుమెంటు వారు ఆఫీసు స్టాఫ్‌కి 5 రోజుల, ఆఫిన్ ఎటికెట్ ఘర్ బేటరే పబ్లిక్ రిలేషన్స్" అనే అంశం పై, ఐక్యూఏసీతో కలిసి నిర్వహిస్తున్న కార్యక్రమ ప్రారంభోత్సవము ఈ రోజు 2గం.. ఎంబిఏ. సెమినార్ హాలులో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా వచ్చిన శ్రీ.రథి పులపర్తి, వైస్ ప్రెసిడెంట్ openlogic Solutions. Co. సమాజానికి, వ్యవస్థకి ఆఫీసు వారు అనుసంధాన కర్తలనీ, వారు నైపిణ్యాలు కలిగి ఉంటే తము ఎదగడమే కాక సంస్థ ఎదుగుదలకు దోహద పడవచ్చునని చెప్పారు. ఈ కార్యక్రమ సమన్వయకర్త డా. ఎ.సాయిబాల ఈ రోజు జరిగే సెషన్సు గూర్చి, వాటిని ఆకళింపు చేసుకోవటం ద్వారా GVP College Vision: క్రియేటింగ్ హ్యూమన్ ఎక్సలెన్స్ ఫర్ ఎ బెటర్ సొసైటీ" సాకారం చేయటానికి మనవంతు ప్రయత్నం చేయాలను కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కె.ఎస్. బోస్ మరియు డైరక్టర్, ఇంజనీరింగ్ ప్రోగామ్స్ ఆచార్య. పి.వి. వినయ్ సిబ్బంది ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

I QAC, కోఆర్డినేటర్ మీ. బి.హెచ్. పద్మ ఉద్యోగులలో నాణ్యత ప్రమాణాలు పెంచుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమానికి, డా. సాయిరూప, ఆచార్య.మురళి, ఆచార్య. ఎంఎస్ఆర్ శేషగిరి, డా. ఎ.జోగారావు, & ఎంసిఏ డైరక్టర్ ఆచార్య ఐ.ఎస్. పల్లవిగారు, బోధన మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు. పూర్ణిమ్ని ప్రార్ధనతో మొదలై, డా. జి.లక్ష్మీనారాయణ సంచాలకత్వంలో డా. ఏ.రాజేష్ . , HOD, BSH వందన సమర్పణతో ముగిసిన ఈ కార్యక్రమంలో మొత్తం 44 మంది రిజిస్టర్ అయ్యారు బి.ఎస్.హెచ్. డిపార్ట్మెంటుకు చెందిన డా. బి.ఎం. ఫ్లోరెన్స్, ఎన్.వి. శివకృష్ణ, & ఎంపిఆర్ మూర్తి, ఆఫీసు సూపరిండెంటు, సాయి బాబు గారు మరియు మంత్రల శ్రీనివాసు గార్లు పాల్గొని విజయవంతం చేసారు.



### పంచాంగం

బుధవారం 15-05-2024
క్రోధి నామ సంవత్సరము
ఉత్తరాయణం, వసంతరుతువు
వైశాఖమాసం

| | |
|---|---|
| తిథి | : బ. సప్తమి తె. 05.19 |
| నక్షత్రం | : పుష్యమి ప. 03.07 |
| వర్జ్యం | : తె. 04.52 ల 06.18 |

విశాఖ సమాచారమ్
ప్రతులకు, ప్రకటనలకు
సెల్: 9393949345, 8247526179

(మొదటి పేజీ తరువాయిలు)

### వారణాసిలో ప్రధాని మోదీ నామినేషన్ హాజరైన చంద్రబాబు, పవన్ కల్యాణ్

గెలుపొందారు.. మళ్లీ 2024లో వారణాసి నుంచి హ్యాట్రిక్ కొట్టి, మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని మోదీ ధీమాగా ఉన్నారు. హ్యాట్రిక్‌పై గురిపెట్టిన ప్రధాని మోదీ గతం కంటే ఎక్కువ మెజారిటీతో గెలవాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. 2014లో 3 లక్షల 37 వేల ఓట్లతో గెలిచారు ప్రధాని మోదీ. 2019లో అంతకు మించిన మెజారిటీ వచ్చింది. 4 లక్షల 80 వేల ఓట్ల తేడాతో ప్రధాని మోదీ గెలుపొందారు. ఈ సారి మెజారిటీపై అంతకు మించిన అంచనాలున్నాయి.

### మంత్రి బుగ్గన సహా 30 మందిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు

చేశారు. ఈ మేరకు బేతంచర్ల హెడ్‌కానిస్టేబుల్ మాషుం బాషా తెలిపారు.

వైఎస్ఆర్ జిల్లా మైదుకూరు ఎమ్మెల్యే రఘురామిరెడ్డిపైనా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైంది. పోలింగ్ సందర్భంగా చాపాడు మండలం చిన్నగులవలూరులో ఇద్దరు తెదేపా ఏజెంట్లపై వైకాపా కార్యకర్తలు దాడి చేశారు. తీవ్రంగా గాయపడిన వారిద్దరూ ప్రాణాపాయ స్థితిలో ఉన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు ఎమ్మెల్యే సహా 11 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

### దిల్లీ మద్యం కేసులో ఆమ్‌ఆద్మీ పార్టీ కూడా ముద్దాయే

పతాక స్థాయికి చేరిన వేళ దిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌కు ఇటీవల సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించిన సంగతి తెలిసిందే. ఒక జాతీయ పార్టీ అధినేతగా ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు వీలు కల్పిస్తూ జూన్ 1 వరకు బెయిల్ ఇచ్చింది. బయట ఉన్నన్ని రోజులు ముఖ్యమంత్రి కార్యాలయం/సచివాలయానికి వెళ్లరాదని, అధికారిక దస్త్రాలపై సంతకాలు చేయరాదని ధర్మాసనం షరతు విధించింది. అయితే, లెఫ్టినెంట్ గవర్నర్ అనుమతి పొందాల్సిన అత్యవసర దస్త్రాలపై సంతకం చేయడానికి మాత్రం మినహాయింపు ఉంటుందని స్పష్టంచేసింది. ఈ కేసులో జైలుకెళ్లిన ఆప్ నేత సంజయ్‌సింగ్‌కు బెయిల్ లభించగా.. సిసోదియాకు మాత్రం ఇంతవరకు ఊరట దక్కలేదు.

# గెలుపుపై ఎవరి ధీమా వారిదే

**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** సోమవారం నిర్వహించిన పోలింగ్ ప్రశాంతం గా ముగియడం అలాగే పోలింగ్ ఎక్కువ శాతం నమోదు కావడం తో గెలుపు పై ఆయా పార్టీల అభ్యర్థులు, వారి అనుచరులు గెలుపు తమది అంటే తమదే అని ధీమా వ్యక్తం చేస్తున్నారు.గత ఎన్నికలలో నియోజక వర్గం లో పోలింగ్ 73.90 శాతం ఉంటే ప్రస్తుతం(2024) లో అది 71.14 శాతం నమోదు అయ్యింది. అయితే పోలింగ్ ప్రశాంతం గా జరగడం యువత, వృద్ధులు, దివ్యాంగులు అధిక శాతం లో ఓటు హక్కును వినియోగించుకోవడంతో పోటీ అభ్యర్థులు సంబరపడి పోతున్నారు.పోలింగ్ సరళి తమకే అనుకూలం అని ఇటు అధికార వైసిపి, అటు కూటమి అభ్యర్థులు భావిస్తున్నారు.

**వైఎస్ఆర్ కాంగ్రెస్ :** అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అవంతి శ్రీనివాసరావు తమ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలే తమకు విజయం చేకూరుస్తుందని అంటున్నారు. అయితే ఆయన గెలుపు అంత సులువు కాదు. నియోజకవర్గం లో ఆయన చేసిన అభివృద్ధి ఏది లేదని,గత రెండు నెలలనుండి పింఛన్ దారులకు ఇంటికి వెళ్లి పెన్షన్ లు ఈయకుండా వారిని బ్యాంక్ ల చుట్టూ తిప్పించడం, అ తప్పును కప్పిపుచ్చుకోవడం ప్రజలు గమనించారు. పైగా వైసీపీ అభ్యర్థికి కోపం, పరుషం గా మాట్లాడడం అధికారులపై, ప్రజల పై, చివరకు సొంత పార్టీ నాయకులు , కార్యకర్త లపై కోపాన్ని ప్రదర్శించడం ఇవన్నీ ఒక ఎత్తు అయితే, ఎన్నికల ప్రకటన అనంతరం నియోజక వర్గం లో దాదాపు అన్ని ప్రాంతాలనుండి వైసీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు పార్టీ అభ్యర్థి వ్యవహారం నచ్చక భారీ గా తెలుగుదేశం లోకి చేరడం గమనించవలసిన విషయం ఇవన్నీ వైసీపీ అభ్యర్థికి ప్రతికూల అంశాలు. వీటిని బట్టి చూస్తే ఆయన గెలుపు అంత సులువు కాదనేది



సుస్పష్టం. పైకి మాత్రం వైసీపీఅభ్యర్థి పార్టీ శ్రేణులు వైసీపీ భారీ మెజార్టీ తో గెలుపొందుతుందని అంటున్నారు.

**కూటమి అభ్యర్థి :** తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల కలయిక కూటమి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు తన గెలుపు పై ధీమా వ్యక్తం చేస్తున్నారు.ఎన్నికల ప్రకటన అనంతరం ఆయన్ను భీమిలి కూటమి అభ్యర్థిగా తెలుగుదేశం అధిష్టానం ప్రకటించిన అనంతరం ఆయన మాట్లాడుతూ తనకు గెలుపు ముఖ్యం కాదు అత్యధిక మెజార్టీ తో గెలుపొందడమే తన లక్ష్యం అని అంటూ ఆ దిశలో నియోజకవర్గం లో వైసీపీ శ్రేణులు తెలుగుదేశం పార్టీ లోకి చేరడం లో కృతకృత్యులు అయ్యారని చెప్పక తప్పదు. ఇక ఆయన ఎన్నికల ప్రచార సభల్లో పాల్గొంటూ రాష్ట్రం ప్రభుత్వ వ్యతిరేక పవనాలు వీస్తున్నాయని కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం, భీమిలి లో తాను అత్యధిక మెజార్టీ తో గెలుపొందడం తధ్యం అని అనడం ఓటర్లు కూడా విశ్వసించారని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఇక గంటా శ్రీనివాసరావు సుమారు 50 నుండి 70 వేల మెజార్టీ తో గెలుపొందడం జరుగుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. దీనికి తోడు ఇటు భీమిలి నియోజకవర్గం



లోను అటు రాష్ట్ర వ్యాప్తంగా గా ఓటింగ్ శాతం పెరగడం కూటమి పార్టీ లకు అనుకూలిస్తుందని, దీనికి ప్రభుత్వం పై ఉద్యోగులు, వ్యాపారులు, ఇతర వర్గాలు, మధ్యతరగతి ప్రజల్లో ఉన్న కొంత వ్యతిరేకత కూడా తోడు అవుతుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

**కాంగ్రెస్ పార్టీ :** రాష్ట్ర విభజన అనంతరందాదాపు 2014 నుండి రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ పై ప్రజల్లో ఉన్న పూర్తి వ్యతిరేకత వల్ల ఆ పార్టీ రాష్ట్రం లో పూర్వ వైభవాన్ని కోల్పోయింది. దాని ప్రభావం ఇటు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, అటు కేంద్రం లో కూడా కాంగ్రెస్ పార్టీ ఘోర పరాభవం పొందింది. అయితే ప్రస్తుత ఎన్నికల(2024) నేపథ్యంలో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలిగా వైఎస్ షర్మిల నియమించబడిన అనంతరం ఆమె తన అన్న ముఖ్యమంత్రి జగన్ పై తీవ్ర విమర్శలు చేయడం రాష్ట్ర వ్యాప్తంగా గా చర్చనీయాంశం అయ్యింది. ఇది అధికార పార్టీ కి కొంత వ్యతిరేకతగా మారింది. ఈ దిశలో రాష్ట్రం లో వివిధ నియోజకవర్గాలలో పార్టీ తమ అభ్యర్థులను నిలబెట్టింది. భీమిలి లో అడ్డాల వెంకట వర్మరాజు ను నిలబెట్టిన పార్టీ రాష్ట్ర అధిష్టానం పార్టీ అభ్యర్థుల గెలుపు ఓటమిలు పక్కన పెడితే రాష్ట్రం లో పార్టీ కి పూర్వ వైభవం వచ్చేలా పార్టీ అధ్యక్షురాలు షర్మిల కృషి చేస్తున్నారని, ఇది భవిష్యత్ లో ఆమెకు, పార్టీకి ఎంతోఉపయోగ కరం గా మారగలదని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

శ్వాసకోశ వ్యాధులకు ఉపశమనం

- 40 సంవత్సరాలు పైబడిన ప్రతీ ఒక్కరికి రక్తాన్ని సక్రమంగా ప్రసరించేలా చూసుకునే అవసరం ఉంది.
- మీ రక్తం నిర్ణీత వేగంతో శరీరంలోని ప్రతీ భాగానికి అందేలా చూసుకోవాలంటే మీకు వివిధ వన మూలికలతో కూడిన ప్రత్యేక ఔషధం సేవించవలసిన అవసరం ఉంది.

కార్డోరియం ప్లస్




కావల్సిన వారు సంప్రదించండి:
9393949347

మన రక్త ప్రసరణను సమతుల్యం చేయడమే కాకుండా గుండెలోని రక్త నాళములు, మెదడు యందలి రక్త నాళములు మరియు శ్వాసకోశముల యందలి నాడులను ధృఢంగా చేస్తుంది. వీటిలో ఉండే అడ్డంకులను త్వరితంగా అరగదీస్తుంది. ఫలితంగా మీరు గుండెపోటు, పక్షవాతం, ఉబ్బసం వంటి వ్యాధులు రాకుండా నివారించుకోగలుగుతారు. ఇప్పటికే బాధపడుతుంటే సంపూర్ణంగా జయించగలుగుతారు.

అన్ని గ్రామాలలోను, పట్టణాలలోను ప్రైవేట్ ప్రాక్టీస్ నిర్వహించే ఆర్ఎంపీ, పీఎంపీ, డీపఎంపీ, బీపఎంఎస్, హోమియో, నేచురోపతి, ఆల్టర్‌నేటివ్ మెడిసిన్, బీపీటీ అర్హతలు కలిగిన వైద్యులు, సాంప్రదాయ మూలికావైద్యం చేయువారు డీలర్‌షిప్ కొరకు సంప్రదించండి. స్వయం ఉపాధి పథకం కింద అలకనందా ఉత్పత్తులు విక్రయించగోరువారు కూడా సంప్రదించండి.

90 రోజుల కోర్సు కేవలం రూ. 2700/- మాత్రమే.
మీరు వాడండి- మిగిలిన వారిచే కూడా వాడించండి.
అందరూ ఆరోగ్యంగా ఉండండి.



జనహిత ట్రస్ట్(రి)
9-3-16, పిఠాపురం కోలని,
విశాఖపట్నం- 530003
ఫోన్: 8247526179
Compli

# విశాఖ సమాచారమ్

బుధవారం 15-05-2024


## ఓటర్ల ఉత్సాహం

ఎన్నికల ప్రక్రియ ముగిసింది. ఫలితాలు మిగిలాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల ఘట్టం ముగిసింది. ఫలితాల కోసం జూన్ 4 వరకు వేచి చూడాల్సిందే. ఈసారి ఎన్నికల సరళిని గమనిస్తే కొన్ని మంచి పరిణామాలే కనిపించాయి. సూర్య భగవానుడు కొంత కరుణించాడు. నిన్న ఎండ తీవ్రత అంతగా లేకపోవడం కొంత కలిసొచ్చింది. పోలైన ఓట్ల శాతం పెరిగింది గతంలో కంటే. 18 సంవత్సరాలు దాటిన వారు ఎంతో ఉత్సాహంగా మొదటిసారి ఓటు వేసి థ్రిల్ ఫీలయ్యారు. పోలింగ్ సమయానికి అరగంట ముందునుంచే ఓటర్లు లైన్లు కట్టారు. సమయం ముగిసేసరికి ఇంకా వందలాది మంది ఓటు వేయడానికి అనేక చోట్ల లైన్లలో వేచి ఉండటం కనిపించింది. కొన్నిచోట్ల ముఖ్యంగా అనకాపల్లి లో రాత్రి 9 గంటల వరకు పోలింగ్ జరగడం ఓ విశేషం. ఓటర్లలో చైతన్యం పెరిగిందని చెప్పడానికి ఇంతకన్నా నిదర్శనం ఏం కావాలి. యువతీయువకులు ఉత్సాహంగా ఓటేసినందుకు అభినందిద్దాం. వృద్ధులు ఆరోగ్యం అంతగా సహకరించకపోయినా తమ బాధ్యతను మరువకుండా గంటకు పైగా క్యూలో నిలబడి ఓటేసిన వారందరికీ జోహార్లు. ఈసారి.. సుదూర ప్రాంతాల నుంచి వచ్చి ఓటు వేసినవారి సంఖ్య లక్షల్లో ఉండటం గమనార్హం. ఈ సంఖ్య పాతిక లక్షల వరకూ ఉంటుందని ఓ అంచనా. హైదరాబాద్లో ఉంటున్న ఆంధ్రప్రదేశ్ ఓటర్లు కేవలం ఓటు వేయడానికి 15-16 గంటలు ప్రయాణం చేసి విజయనగరం శ్రీకాకుళం వరకు తమ కుటుంబాలతో కూడా వచ్చి ఓటు వేసి తిరుగు ప్రయాణానికి సమాయత్తం అవుతున్నారు.. నిజంగా వీరికి చేతులెత్తి నమస్కరించాలి. అలాగే నొయిడా, బెంగుళూరు, పూనె, బొంబాయి, నాగపూర్, భువనేశ్వర్, రాయపూర్ నుంచి వచ్చినవారి సంఖ్య తక్కువేమీకాదు. ఫలితంగా రైళ్లు బస్సులు కిటకిటలాడాయి. తెలంగాణా ప్రభుత్వం వందల సంఖ్యలో ఆదనపు బస్సులను నడిపింది. అమెరికా, దుబాయ్, మలేసియా, కువైట్, సింగపూర్ వంటి విదేశాల నుంచి కూడా తమ తమ ప్రాంతాలకు ఓటు హక్కును వినియోగించు కునేందుకు రాగలగడం ఆశ్చర్యం ఆనందం. వీరిని ఎంత అభినందించినా తక్కువే అవుతుంది. ఓటు విలువ తెలుసుకుని ఎంతో బాధ్యతాయుతంగా వ్యయప్రయాసలకు ఓర్చి వచ్చినవారి సంఖ్య బాగా పెరగడం వీరి నిబద్ధత, మంచి ప్రయత్నం రావాలన్న తపన.. సూచిస్తున్నాయి. పల్లె పట్టణ ప్రాంతాలతో పోలిస్తే నగరాలలో ఓట్లు పోలైన శాతం బాగా తక్కువగా ఉండటం విచారకరం. ముఖ్యంగా మన జంట నగరాల్లో 50 శాతం లోపే ఉండటం మింగుడు పడని విషయం. వందల వేల కిలోమీటర్ల సుదూర ప్రాంతాలనుండి ఓటు వెయ్యడానికి వస్తే, ఉన్నచోటే ఓటువేసే అవకాశం ఉన్నా ఓటు వేయడానికి వెళ్ళకపోవడం అలసత్వాన్ని సూచిస్తోంది. ఈ ధోరణి మారాలి. ఎన్నికల సమయంలో అక్కడక్కడా చెదురుముదురు అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోవడం మామూలే. మొత్తం మీద కొన్ని ఇబ్బందులు ఎదురైనా చాలా చోట్ల పోలింగ్ ప్రశాంతంగానే ముగిసింది. పోలింగ్ సిబ్బంది తమ విధులను చక్కగా నిర్వహించారు. భారతదేశం వంటి అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో ఎన్నికలు నిర్వహించడం అంటే ఓ యజ్ఞమే. సమర్థవంతమైన యంత్రాంగం ఉండాలి. ఓటేసిన ప్రతీ ఓటరుకు చెయ్యెత్తి నమస్కరిద్దాం. రాబోయే ప్రభుత్వం మంచి పాలన అందిస్తుందని ఆశిద్దాం.

కోటాను కోట్ల ధనం వెల్లువలా ప్రవహించింది. ఎంత నిఘా ఉన్నప్పటికీ, ఎన్ని కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినప్పటికీ రెండు ప్రధాన పార్టీల నాయకులు తమ కార్యకర్తల ద్వారా విశేషంగా 500 రూపాయల నోట్లు పంచిపెట్టారు. కొంతమందికి 1500 చొప్పున, మరికొంతమందికి 2500 చొప్పున, ఇంకా కొంత మందికి జాలారిపేట వంటి ప్రాంతాలలో 5000 చొప్పున పంచిపెట్టినట్లు వార్తలు వచ్చాయి. ఉత్తరాంధ్ర, డెల్టా ప్రాంతాలలో ఓటర్లు, రాజకీయ నాయకులు, కార్యకర్తలు ఎంతో సంయమనం పాటించగా ప్రకాశం, చిత్తూరు జిల్లాలలో హింసాత్మక సంఘటనలు చోటు చేసుకున్నాయి. పులివర్తి నాని అనే తెలుగుదేశం పార్టీ అభ్యర్థిపై ప్రతిపక్షానికి చెందిన యువకులు దారుణంగా దాడి చేశారు.

దౌర్జన్యాలను ఆయుధంగా చేసుకొని ఫలితాలు పొందాలనుకునే నైజం రాష్ట్రమంతా వ్యాపించింది. ఇలాంటి దుష్టులకు అండగా అధికారులు నిలవడం రాష్ట్ర ప్రజల దౌర్భాగ్యం. హింసను అరికట్టాలంటే హింసాత్మక స్వభావం ఉన్నవారిని ఉక్కుపాదంతో అణచివేయాలి. వారిని, వారి కుటుంబాలను నగర బహిష్కరణ చేయాలి. రౌడీలకు రాజకీయ అండదండలు ఉంటే వాటిని మీడియా బహిరంగ పరచాలి. నేతలతోటి తిరిగే కార్యకర్తలలో కొంతమంది గూండాలు ఉండగా మరికొంతమంది సెక్యూరిటీ సిబ్బంది కూడా వారికంటే హీనంగా ప్రవర్తిస్తున్నారు. మంత్రుల, శాసనసభ్యుల వెంట ఉండే గన్‌మేన్‌లు చాలామంది నీచాతినీచంగా ప్రవర్తిస్తున్నారు. వీరందికీ బుద్ధి వచ్చేలా కొత్త ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.


**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

టెండరు ప్రకటన నం. eT-WAT-SOUTH 13-2024, తేది :30.04.2024

**పని పేరు :** క్రింది సివిల్ ఇంజనీరింగ్ పనులు: 1. అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ / మార్షలింగ్ యార్డ్/ వాల్తేరు క్రింద VM-1 (ఎలక్ట్రిక్ లోకో షెడ్) వద్ద లోపాలు కలిగిన ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ తొలగించడం మరియు 2. డివిజనల్ ఇంజనీర్/మార్షలింగ్ యార్డ్/వాల్తేరు క్రింద SS-1 (KM. 871/1-2) వద్ద RCC FOB వద్ద లోపాలు కలిగిన ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ తొలగించడం.

**పని సుమారు వ్యయం:** 49,31,164.27, బయానా (రూ.): 98,600.00. పని పూర్తి చేయు కాలం : 02 (రెండు) నెలలు

**టెండరు ముగింపు తేది మరియు సమయం:** 23.05.2024న 1500 గం.లకు

సంస్థ లెటర్ హెడ్‌పై దాఖలు చేయబడినప్పటికీ, సకాలంలో అందినప్పటికీ కూడా సదరు టెండర్లపై తపాలా/కొరియర్/ఫ్యాక్స్ లేదా స్వయంగా ఎటువంటి మాన్యువల్ ఆఫర్లు స్వీకరించబడవు. అట్టి మాన్యువల్ ఆఫర్లు చెల్లనివిగా పరిగణించబడును మరియు ఎటువంటి పరిశీలన లేకుండా తిరస్కరించబడును.

పై ఇ-టెండరు యొక్క ఇ-టెండరు డాక్యుమెంట్లు కలుపుకుని పూర్తి సమాచారం వెబ్‌సైట్ https://www.ireps.gov.in లో లభిస్తుంది.

గమనిక: కాగోరు టెండరుదారులు ఈ టెండరు కొరకు జారీ చేయబడినట్టి ఏవేని సవరణలు/మార్పులు గమనించుటకు టెండరు ముగింపు తేదీనకు ముందు 10 (పది) రోజులు వెబ్‌సైట్‌ను తిరిగి దర్శించవలసి ఉంటుందని తెలియజేయడమైనది.

డివిజనల్ రైల్వే మేనేజర్ (Engg.) వాల్తేరు

PR-105/P/24-25


## వ్యాపారి ఇంటి నుంచి రూ.72 లక్షలు సీజ్



ఓ వ్యాపారవేత్త ఇంటి నుంచి ఏకంగా రూ.72లక్షలు సీజ్ చేశారు పోలీసులు. భోపాల్‌లోని ఓ వ్యాపారి, అతడికి సంబంధించిన మరో వ్యక్తి ఇంట్లో సోదాలు నిర్వహించిన పోలీసులు ఈ భారీ మొత్తాన్ని స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో.. మధ్యప్రదేశ్‌లో ఎన్నికల కోడ్ అమలులో ఉంది. ఈ క్రమంలోనే భోపాల్‌లో వ్యాపారి వద్ద ఆ సొమ్మును రికవరీ చేసుకున్నారు. అయితే, సదరు వ్యాపారి చిరిగిన, పాత నోట్ల మార్పిడి వ్యాపారం చేస్తున్నట్టుగా పోలీసులు గుర్తించారు. ఈ పని కోసం తనకు ఆర్బీఐ ఆమోదం పొందినట్టుగా పోలీసులకు చెప్పాడు.

హవాలా ముఠా గురించి పక్కా సమాచారం అందుకున్న పోలీసులు గురువారం రాత్రి అశోక్ గార్డెన్ ప్రాంతంలోని వ్యాపారి ఇంటిపై దాడి చేసినట్లు అధికారులు తెలిపారు. అక్కడ నుంచి రూ.31.58 లక్షలను స్వాధీనం చేసుకున్నామని, డబ్బు దొరికిన గదికి సీలు వేసినట్లు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ప్రియాంక శుక్లా తెలిపారు.

బైరాగఢ్ ప్రాంతంలోని అతని పరిచయస్తుడి ఇంట్లో పోలీసులు రూ.40.11 లక్షలను స్వాధీనం చేసుకున్నట్లు అధికారి తెలిపారు. స్వాధీనం చేసుకున్న విషయాన్ని పోలీసులు ఆదాయపు పన్ను శాఖకు తెలియజేసినట్లు ఆయన తెలిపారు.

## పార్టీ శ్రేణులకు ధన్యవాదాలు తెలిపిన భరత్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి , వై.వి.సుబ్బారెడ్డి ఆశీస్సుల తో2024 సంవత్సర అనకాపల్లి అసెంబ్లీ అభ్యర్థిగా మలసాల భరత్ కుమార్ అనే తనను నియమించినప్పటి దగ్గర నుండి ప్రజాస్వామ్యబద్ధంగా సోమవారం జరిగిన ఎన్నికల వరకు నా వెంట ఉండి మీలో ఒక్కడిగా మీ కుటుంబ సభ్యుడిగా భావించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపు దిశగా నాకు "దిశ నిర్దేశం" ఇచ్చిన జిల్లా అనుబంధ విభాగాల కమిటీ సభ్యులు మండల పార్టీ అధ్యక్షులు మరియు జెసిఎస్ ఇంచార్జ్ వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, అనకాపల్లి జిల్లాలో ఉన్న మార్కెట్ కమిటీ చైర్మన్లు , డైరెక్టర్లు, జడ్పిటిసిలు, ఎంపీపీలు,కోర్పరేటర్లు, వివిధ దేవాలయాల చైర్మన్లు, డైరెక్టర్లు, ఎంపిటీసీలు, సర్పంచులు, జేసిఎస్ కన్వీనర్లు, వై.ఎస్.ఆర్.సి.పి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, వై.ఎస్.ఆర్.సి.పి కుటుంబ సభ్యులు ప్రజలకు భరత్ కుమార్, ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను

## ప్రముఖ వ్యాపారవేత్త పివిజెఆర్ ఇక లేరు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ప్రముఖ వ్యాపారవేత్త పీలా వెంకట జగ్గారావు (పీవీజేఆర్) పాలెం లోని ఆయన స్వగ్రామంలో మంగళవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. ఆయనకు భార్య ఇద్దరు కుమారులు కుమార్తె ఉన్నారు. ఇటీవల ఆయన భార్య కాలం చేశారు ఆయన పెద్ద కోడలు లక్ష్మి సౌజన్య 81 వ వార్డు కార్పొరేటర్ గా వ్యవహరిస్తున్నారు. లిక్కర్ వ్యాపారంలో జగ్గారావు అందేవేసిన చేయి. ఆయన మూలంగా అనేకమంది వ్యాపార రంగంలో అడుగుపెట్టి ఆర్థికంగా స్థిరపడ్డారు.. 1994లో అనకాపల్లి కాంగ్రెస్ పార్టీ శాసన సభ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చెందారు. మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ అనుచరుడిగా వ్యవహరించారు.. నూకాంబిక అమ్మవారి ఆలయ చైర్మన్ గా పనిచేశారు . ఆయన ఆలయ అభివృద్ధికి ఎంతో కృషి చేశారు. ఆయన మరణవార్త తెలిసి గవరపాలెంలో విషాద ఛాయలు అలము కున్నాయి. జగ్గారావు పార్థివ దేహాన్ని జనసేన నేత కొణతాల రామకృష్ణ బిజెపి టిడిపి జనసేన పార్లమెంట్ అభ్యర్థి సీఎం రమేష్, మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీశ్వరరావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్, తెలుగుదేశం పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు , మాజీ కౌన్సిలర్ పలకా రాము, డాక్టర్ కేకే వియే నారాయణరావు, జార్జ్ క్లబ్ సభ్యులు తదితరులు సందర్శించి నివాళులర్పించారు. దగ్గర కుటుంబ సభ్యులకు క్రమ ప్రగాఢ సంతాపం తెలిపారు. . మంగళవారం మధ్యాహ్నం మూడు గంటలకు ఆయన అంతిమ యాత్ర ప్రారంభమై గవరపాలెం పురవీధుల్లో సాగి స్మశాన వాటికకు చేరుతుంది. దగ్గర అంత్యక్రియలు కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో వివిధ పార్టీల నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## స్ట్రాంగ్ రూముల్లో భద్రంగా ఈవిఎంలు



**విజయనగరం:** ఓటింగ్ ప్రక్రియ ముగియడంతో, ఈవిఎంలను స్ట్రాంగ్ రూముల్లో భద్రపరిచారు. లెండి ఇంజనీరింగ్ కళాశాలలో చీపురుపల్లి, రాజాం, నెల్లిమర్ల, ఎస్.కోట, గజపతినగరం నియోజకవర్గాల ఈవిఎంలను, జెఎన్‌టియు గురజాడ విశ్వవిద్యాలయంలో విజయనగరం, బొబ్బిలి నియోజకవర్గాల ఇవిఎంలను భద్రపరిచారు. జిల్లా ఎన్నికల అధికారి నాగలక్ష్మి, ఆయా నియోజకవర్గాల సాధారణ ఎన్నికల పరిశీలకులు హనీష్ చాబ్రా, తలాత్ పర్వేజ్ ఇక్బాల్ రోహెల్లా పర్యవేక్షణలో, నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు, అభ్యర్థులు, వారి ప్రతినిధుల సమక్షంలో ఈవిఎం స్ట్రాంగ్ రూమ్‌లకు సీళ్లు వేశారు. స్ట్రాంగు రూములవద్ద సిసి కెమేరాలు, బారికేడింగ్, పటిష్టమైన భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేశారు.

వీటికి సమీపంలోనే కౌంటింగ్ హాళ్లను సిద్ధం చేసి, జూన్ 4న ఓట్ల లెక్కింపు చేయనున్నారు.

## బార్ అసోసియేషన్ బాధ్యతల స్వీకరణ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం మంగళవారం ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు. అధ్యక్షులు ఎం జె వి ఎన్ కుమార్ అధ్యక్షతన ఎన్నికల అధికారి ప్రభాకర్ నేతృత్వంలో ప్రమాణం చేశారు. ఇటీవల జరిగిన బార్ ఎన్నికల్లో అధ్యక్షులుగా కుమార్, సెక్రెటరీ గా దుర్గా రావు, ఉపాధ్యక్షులుగా రోజా, కోశాధికారిగా సందీప్, జాయింట్ సెక్రటరీగా తులసి, స్పోర్ట్స్ సెక్రెటరీ గా మోహన్, లైబ్రేరియన్ గా జగపతి, మహిళా ప్రతినిధి గా కుసుమ తో పాటు ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా పలువురు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కుమార్ మాట్లాడుతూ బార్ అసోసియేషన్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కొత్త కోర్టు బిల్డింగ్ నిర్మాణం కోసం సీనియర్ లను అందరిని సమన్వయం చేసుకుంటూ కృషి చేస్తానన్నారు. కార్యక్రమములో గత సెక్రెటరీ శ్రీనివాస్ పాల్గొని బాధ్యతలు అప్పగించారు.


**మోహన వెంకట రెస్ట్ హోమ్స్ (రి)**

**ప్రశాంతినగర్, తిరుపతి: ఫోన్ : 9393932718**

మీరు ప్రతీఏటా తిరుపతి-తిరుమల పుణ్యక్షేత్రంలోని శ్రీవేంకటేశ్వర, పద్మావతి అమ్మవార్ల దర్శనం ఇష్టంగా చేసుకుంటూ ఉంటారు. రోజు రోజుకు పెరుగుతున్న భక్తుల కారణంగా ఇప్పుడు తిరుపతిలో గాని, తిరుమలలో గాని వసతి చాలా కష్టమవుతోంది.

ఇలాంటి సమస్యకు పరిష్కారంగా తిరుపతిలో (బస్‌స్టాండ్ రైల్వేస్టేషన్‌లకు కేవలం 8.5 కి.మి. దూరంలో) ప్రకృతి వనరులతో 14 ఎకరాల స్థలంలో ప్రశాంతినగర్ నిర్మాణంలో ఉంది.

అనేక అధునాతన సౌకర్యాలతో సుమారు 500 స్టూడియో అపార్ట్‌మెంట్లు మీకు అందుబాటులోకి వస్తున్నాయి. ఇప్పటికే 40 అపార్ట్‌మెంట్లతో ఒక బ్లాక్ సిద్ధంగా ఉంది. 24X7 రవాణాసౌకర్యం కూడా యాజమాన్యం కల్పించింది.

సంవత్సరానికి 5 రోజులు ఈ సుఖప్రదమైన ఆవాసం పొందడానికి మీకు ఇప్పుడు చక్కని అవకాశం లభిస్తోంది. కేవలం ఒక లక్షరూపాయలు (+ 18శాతం జీఎస్టీ చెల్లించి) ఒక సింగిల్ బెడ్ అపార్ట్‌మెంట్‌ను మీరు ఒక సంవత్సరంలో 5 రోజులు చొప్పున 12 ఏళ్ల పాటు వినియోగించుకోవచ్చును.

లభించే సదుపాయాలు : ఆన్‌లైన్ ద్వారా బుకింగ్ సదుపాయం. 24X7 రవాణా సౌకర్యం. మీరు స్వయంగా కూడా వాహనాలు నడపవచ్చు. (2,4 వీలర్ ఎలక్ట్రిక్ వాహనాలు) 24X7 క్లినిక్, గదిలో ఫ్రిజ్, మంచం, పరుపు, ఏసీ, సోఫా, టేబుల్, ఎల్‌పీజీ స్టౌ, గిన్నెలతో సహా కిచెన్.

పూర్తి శాఖాహార భోజన, ఫలహారశాల, అన్నిరకాల వస్తుసామాగ్రి దుకాణములు, వాకింగ్ ట్రాక్, ఈతకొలను, ఔషధ మొక్కలతో కూడిన వనసంపదల ఉద్యానవనం. అహ్లాదకరమైన ఆధ్యాత్మిక సంగీతభరిత వాతావరణం, ఉచిత వైఫై లభిస్తాయి.

**24×7 రక్షణ, లాండ్రీ, ఇతర సేవలు లభిస్తాయి.**

**వివరములకు సంప్రదించండి.**

**9393949345, 8247526179**

# ఉల్లిపాయ ఇలా వాడితే తప్పకుండా జుట్టు పెరుగుతుంది



నేటి బిజీ ప్రపంచంలో అన్ని వయసుల వారు ఎదుర్కొంటున్న సమస్య జుట్టు రాలడం. ఇలా జుట్టు రాలిందని పశ్చాత్తాపపడే వారు చాలా మంది ఉన్నారు. దీంతో చాలా మందికి రాత్రి నిద్ర పోయింది. జుట్టు రాలినప్పుడు చాలా మంది ఒత్తిడికి గురవుతారు. ఇటువంటి అధిక జుట్టు నష్టం ఒక వ్యక్తికి చాలా సమస్యలను కలిగిస్తుంది.

**జుట్టు పెరుగుదలకు ఉల్లిపాయ ఎలా ఉపయోగించాలి?** . మన ఇంటి వంటగదిలో ఉల్లిపాయలతో జుట్టు రాలడాన్ని ఆపవచ్చు. ప్రధానంగా ఉల్లిపాయ జుట్టు పెరుగుదలను కూడా ప్రేరేపిస్తుంది. ఎందుకంటే ఉల్లిపాయల్లో సల్ఫర్ ఎక్కువగా ఉంటుంది. ఈ సల్ఫర్ రక్త ప్రవాహాన్ని పెంచుతుంది మరియు కొల్లాజెన్ ఉత్పత్తిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. జుట్టు పెరుగుదలకు కారణమయ్యే కారకాలలో కొల్లాజెన్ ఒకటి.

**హెయిర్ ఫాల్ ను ఒక్క వారంలో అరికట్టాలంటే తలకు వెల్లుల్లిని వాడండి...** సరే, జుట్టు రాలడాన్ని నివారించడానికి ఉల్లిపాయను ఎలా ఉపయోగించాలో మీరు అడగవచ్చు. జుట్టు రాలడాన్ని నివారించడానికి మరియు జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడానికి ఉల్లిపాయను ఉపయోగించే మార్గాలు ఇక్కడ ఉన్నాయి.

**ఉల్లిపాయ రసం మరియు బాదం నూనె:** బాదం నూనెతో ఉల్లిపాయ రసాన్ని మిక్స్ చేసి మీ తలకు పట్టించి బాగా మసాజ్ చేసి 20 నిమిషాలు నాననివ్వండి మరియు తేలికపాటి షాంపూతో కడగాలి. అందువల్ల, బాదం నూనె జుట్టుకు మెరుపును ఇస్తుంది, ఉల్లిపాయ రసం జుట్టు షాఫ్ట్‌ను బలపరుస్తుంది, జుట్టు రాలడాన్ని నివారిస్తుంది మరియు దాని పెరుగు దలను ప్రేరేపిస్తుంది.

**ఉల్లిపాయ రసం మరియు కొబ్బరి నూనె:** కొబ్బరి నూనె కూడా జుట్టు రాలడాన్ని నిరోధిస్తుంది. అలాంటి కొబ్బరినూనెలో 2 టేబుల్ స్పూన్లు తీసుకుని అందులో 1 టేబుల్ స్పూన్ ఉల్లిపాయ రసం కలిపి తలకు పట్టించి మసాజ్ చేసి 30 నిమిషాలు నానబెట్టి తర్వాత కడిగేయాలి.

**ఉల్లిపాయ రసం మరియు ఆలివ్ నూనె:** జుట్టు రాలడాన్ని నివారించడానికి ఉల్లిపాయ రసం మరియు ఆలివ్ ఆయిల్ చాలా మంచి కలయిక. ఈ మిశ్రమాన్ని తలపై బాగా మసాజ్ చేసి, 30 నిమిషాలు నాననివ్వండి, తర్వాత తేలికపాటి షాంపూతో శుభ్రం చేసుకోండి.

**ఉల్లిపాయ రసం మరియు వెచ్చని నీరు** : గోరువెచ్చని నీటిలో ఉల్లిపాయ రసాన్ని మిక్స్ చేసి, తలకు బాగా మసాజ్ చేసి, 20 నిమిషాల పాటు నాననివ్వండి, తర్వాత షాంపూతో శుభ్రం చేసుకోండి. ఇలా వారానికోసారి చేస్తే నెలలోపు జుట్టు రాలడాన్ని పూర్తిగా నివారించవచ్చు.

**ఉల్లిపాయ రసం మరియు నిమ్మ:** ఉల్లిపాయ రసాన్ని నిమ్మరసంలో కలిపి తలకు మసాజ్ చేయడం వల్ల జుట్టు రాలడం అరికట్టడంతోపాటు చుండ్రు తొలగిపోయి శిరోజాలు శుభ్రంగా ఉంటాయి.

**ఉల్లిపాయ మరియు పెరుగు:** ఉల్లిపాయను గ్రైండ్ చేసి కొంచెం పెరుగుతో కలిపి తలకు పట్టించి 45 నిమిషాల పాటు నానబెట్టి, తేలికపాటి షాంపూతో కడిగేస్తే జుట్టు రాలడాన్ని నివారిస్తుంది మరియు జుట్టు మృదుత్వాన్ని కాపాడుతుంది.

# అరటిపండు తింటే థైరాయిడ్ కంట్రోల్‌లో ఉంటుందా..!



ఒక దశాబ్దకాలంగా థైరాయిడ్ సమస్య ఎక్కువవుతోంది. ఇటీవల థైరాయిడ్ సమస్యతో బాధపడేవారి సంఖ్య బాగా పెరిగిపోయింది. అంచనా ప్రకారం, భారతదేశంలో దాదాపు 42 మిలియన్ల మంది ప్రజలు థైరాయిడ్ సమస్యతో బాధపడుతున్నారు. పురుషుల కంటే.. స్త్రీలలో థైరాయిడ్ వచ్చే ప్రమాదం 10 రెట్లు ఎక్కువ. ప్రతి 8 మంది మహిళల్లో ఒకరికి థైరాయిడ్ ఉంది. థ్కైరాయిడ్ హార్మోను సవ్యంగా విడుదల్కైనప్పుడే శరీరంలో ప్రతి కణం సరిగ్గా పనిచేసి, జీవక్రియ పనితీరు బాగుంటుంది. థైరాయిడ్ హార్మోన్ విడుదలలో ఎప్పుడ్కైతే సమతుల్యం లోపిస్తుందో అప్పుడు ఇబ్బందులు తప్పవు. శ్వాసవ్యవస్థ, గుండె, నాడీ, జీర్ణవ్యవస్థ, సంతానోత్పత్తి వ్యవస్థ... ఇలా చాలా వాటిపై థైరాయిడ్ హార్మోన్ ప్రభావం ఉంటుంది. హైపోథలామస్, పిట్యూటరీ, థైరాయిడ్ వ్యవస్థలలో మార్పులు రావడం వల్ల థైరాయిడ్ గ్రంథి పనితీరులో మార్పులు వచ్చి.. హైపర్ థైరాయిడిజమ్, హైపోథైరాయిడిజం వంటి సమస్యలు వస్తాయి.

థైరాయిడ్ కారణంగా బరువు పెరగడం లేదా తగ్గడం, జుట్టు రాలడం, అలసట, నెలసరి సక్రమంగా రాకపోవడం, గర్భం దాల్చకపోవడం.. వంటి ఎన్నో సమ స్యలు ఎదురవుతుంటాయి. థైరాయిడ్ సమస్యకు దూరంగా ఉండటానికి, థైరాయిడ్ ఉంటే కంట్రోల్‌లో ఉంచు కోవాలంటే.. లైఫ్‌స్టైల్ మార్పులు చేసుకుని, మంచి ఆహారం తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు.

**ప్రొబయోటిక్స్..** ప్రొబయోటిక్స్ థైరాయిడ్ సమస్యకు చెక్ పెడతాయని నిపుణులు చెబుతున్నారు. ఇవి డైరీ ఉత్పత్తులలో ఎక్కువగా లభిస్తాయి. . ప్రొబయోటిక్స్‌తో డిప్రెషన్, మానసిక ఒత్తిడి సమస్యలకు చెక్ పెట్టవచ్చు. ఆనందంగా ఉండడానికి ప్రొబయోటిక్స్ ఆహారం కీలక పాత్ర పోషిస్తుందని పోషకారహార నిపుణులు అంటున్నారు. ఒత్తిడి తగ్గితే.. చాలా వరకు థైరాయిడ్ కంట్రోల్‌లో ఉంటుంది.

**కుంకుమ పువ్వు..** రాత్రంతా నానబెట్టిన కుంకుమపువ్వు నిద్రలేవగానే తీసుకుంటే థైరాయిడ్ సమస్యలు ఉన్నవారికి.. మూడ్ స్వింగ్స్ కంట్రోల్‌లో ఉంటాయి. ఇది నెలసరి సమయంలో పొత్తికడుపు నొప్పి, పీఎంఎస్ నుంచి ఉపశమనాన్ని ఇస్తుంది. హైపోథైరాయిడ్ కారణంగా చాలా మంది బరువు పెరుగుతారు. కుంకుమ పువ్వు తీసుకుంటే బరువు కంట్రోల్‌లో ఉంటుంది. దీనిలో అమైనో యాసిడ్స్ మెండుగా ఉంటాయి. మీరు పడుకునే ముందు ఒక గ్లాసు కుంకుమపువ్వు పాలు తాగితే మంచిది.. ఇది మీకు కాల్షియం, ప్రోటీన్‌లను అందిస్తుంది.

**అయోడిన్ డైట్..** థైరాయిడ్ పనితీరుకు తగినంత మొత్తంలో అయోడిన్ అవసరం. అయోడిన్ థైరాయిడ్ హార్మోన్ల ఉత్పత్తికి సహాయపడుతుంది. ట్రైఅయోడోథైరోనిన్ , థైరాక్సిన్‌థైరాయిడ్ హార్మోన్లలో అయోడిన్ ఉంటుంది. అయోడిన్ లోపం కారణంగా థైరాయిడ్ సమస్యకు దారి తీస్తుంది. మీ ఆహారంలో పాలు, పెరుగు, చీజ్, గుడ్లు, , అయోడైజ్డ్ ఉప్పు, రొయ్యలు వంటి ఆహారం తీసుకోవాలి.

**సెలీనియం** : సెలీనియం ఎక్కువగా ఉండే ఎల్లోఫిన్ ట్యూనా, బీఫ్ లివర్, గుడ్లు మొదలైన వాటిని ఆహారంలో చేర్చుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. సెలీనియం 4ని శరీరంలోని హార్మోన్లతో సమతుల్యం చేయడంలో సహాయపడుతుంది.

**అరటిపండు..** రోజూ అరటిపండు తింటే.. థైరాయిడ్ సమస్య కంట్రోల్‌లో ఉంటుంది. అరటిపండులో అయోడిన్ పుష్కలంగా ఉంటుంది. అయోడిన్ శరీరంలో T4ని T3గా యాక్టివ్ చేయడానికి అవసరం.

**ఐరన్..** శరీరంలో ఐరన్ లోపం హిమోగ్లోబిన్ ఉత్పత్తిని ప్రభావితం చేస్తుంది. దీని కారణంగా శరీరంలోని వివిధ హార్మోన్ల స్థాయి పెరగడం, తగ్గడం వంటి సమస్యలు వస్తాయి. థైరాయిడ్ హార్మోన్ T4ని T3గా మార్చడానికి థైరాయిడ్‌కు ఐరన్ అవసరం. మీ డైట్‌లో ఐరన్ పుష్కలంగా ఉండే ఆకుపచ్చ కూరగాయలు, లివర్, అంజీర్, ఖర్జూరం వంటి ఆహారం చేర్చుకోండి.

**చేతి దగ్గర ఇలా చేయండి..** మీకు థైరాయిడ్ సమస్య ఉంటే.. మీ చూపుడు వేలు, బొటనవేలు మధ్య కనెక్టింగ్ పాయింట్ దగ్గర నెమ్మది నొక్కండి. మీ రెండు చేతులపై 20-50 సార్లు రిపీట్ చేయాలి. ప్రతి రోజూ దీన్ని ప్రాక్టిస్ చేస్తే థైరాయిడ్ కంట్రోల్‌లో ఉంటుంది. దీనితో పాటు అనులోమ-విలోమ ప్రాణాయామం, ఉజ్జయి ప్రాణాయామం ప్రాక్టిస్ చేయండి.

**ప్రశాంతంగా నిద్రపోండి..** థైరాయిడ్‌తో బాధపడేవారికి గాఢనిద్ర ఔషధంలా పనిచేస్తుందని నిపుణులు చెబుతున్నారు. మంచి నిద్ర కాలేయాన్ని డీటాక్స్ చేయడంలో సహాయపడుతుంది, ఇది థైరాయిడ్ హార్మోన్లను బ్యాలెన్స్ చేయడంలో సహాయపడుతుంది.

**ఈ ఆహారాలు వద్దు..**

సోయా ఆహారాలు: టోఫు, టేంపే, ఎడామామ్.

# ఎముకలు బలంగా ఉండాలంటే సి విటమిన్లు తీసుకోవాలి



శరీరం ఫిట్ అండ్ స్ట్రాంగ్‌గా ఉండాలంటే ముందు ఎముకలు బలంగా ఉండాలి. బలవర్ధకమైన ఆహార పదార్థాలు తిన్నప్పుడే ఎముకలు పటిష్టంగా, బలంగా ఉంటాయి. మనం తీసుకునే ఆహార పదార్థాల్లో ఉండే కొన్ని విటమిన్లు ఎముకల్ని పటిష్టం చేస్తాయి.

శరీరం ఎదుగుదల, ఆరోగ్యం, ఎముకలు పటిష్టంగా ఉండటం అనేది రోజూ తినే అహరాన్ని బట్టి ఉంటుంది. హెల్తీ ఫుడ్స్ అనేవి శరీరాన్ని ఫిట్ అండ్ హెల్తీగా ఉంచుతాయి. దీనికోసం పోషక పదార్థాలు అధికంగా ఉండే పదార్థాలు అంటే బలవర్ధకమైన ఆహారమే ఎక్కువగా తీసుకోవాలి. జంక్ ఫుడ్స్, ఫాస్ట్ ఫుడ్స్, ఆయిలీ ఫుడ్స్ రుచికరంగా ఉంటాయో కానీ బలవర్ధకం కావు. బలవర్ధకమైన ఆహారమంటే రోజు డైట్‌లో పండ్లు, తాజా కూరగాయలు ఉండేట్టు చూసుకోవాలి. శరీరంలో ఎముకలు బలంగా లేకపోతే వివిధ రకాల సమస్యలు ఏర్పడతాయి. ఎముకలు బలంగా ఉండాలంటే ముఖ్యం గా కావల్సింది కాల్షియం. కొన్ని రకాల విటమిన్లు కూడా ఎముకల్ని పటిష్టంగా మార్చేందుకు దోహదపడతాయి.

విటమిన్ సితో ఎముకలు పటిష్టంగా ఉండటమే కాకుండా ఇమ్యూనిటీ బలోపేతమౌతుంది. అందుకే ఎముకలు బలహీనం గా ఉనప్పుడు విటమిన్ సి తీసుకోవడం మంచి పద్ధతి. దీని కోసం విటమిన్ సి అధికంగా ఉండే ఉసిరి, బొప్పాయి, ఆరెంజ్, నిమ్మ వంటివి తీసుకోవాలి. ఈ పండ్లు తీసుకోవ డం వల్ల ఎముకలు బలంగా మారడమే కాకుండా ఎముక లకు సంబంధించిన సమస్యలు దూరమౌతాయి. విటమిన్ డి లోపముంటే ఎముకలు బలహీనమైపోతాయి.

శరీరంలో విటమిన్ డి లోపముంటే ఎముకల్లో తీవ్రమైన నొప్పి, సమస్యలు ఎదురౌతాయి. సూర్యరశ్మి కిరణాల ద్వారా విటమిన్ డి సమృద్ధిగా లభిస్తుంది.

# డయాబెటిస్‌కు ఆయుర్వేద మెడిసిన్



లైఫ్‌స్టైల్ మార్పులు, చెడు ఆహార అలవాట్లు, ఒత్తిడి, శారీరక శ్రమ లేకపోవడం, నిద్రలేమి కారణంగా దీర్ఘకాలిక వ్యాధులు ఎక్కువవుతున్నాయి. వాటిలో డాయాబెటిస్ ఒకటి. షుగర్ పేషెంట్స్ రక్తంలో చక్కెర స్థాయులు కంట్రోల్ ఉంచుకోకపోతే గుండె సమస్యలు, హైపర్‌టెన్షన్, కిడ్నీ సమస్యలు, కంటి ప్రాబ్లమ్స్, నాడీ వ్యవస్థలో లోపం వంటి తీవ్ర ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. డయాబెటిస్‌ను నియంత్రిచడానికి కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ శాస్త్రవేత్తలు 'BGR-34' అనే ఆయుర్వేద ఔషధం కనుగొన్నారు. దీర్ఘకాలికంగా డయాబెటిస్‌తో బాధపడేవారికి, అధిక బరువు సమస్య ఉన్నవారికి ఈ మెడిసిన్ ఎఫెక్టివ్‌గా పనిచేస్తుందని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ వైద్యుల బృందం వెల్లడించింది. ఈ ఔషధం జీవక్రియను మెరుగుపరచి అధిక బరువు సమస్యను దూరం చేస్తుందని స్పష్టం చేశారు.

దీనికి మూడేళ్ల సమయం పట్టిందని బృందం వెల్లడించింది. కేవలం BGR-34 మెడిసిన్ వాడితే ప్రభావవంతంగా పనిచేస్తుందా? వేరే అలోపతీ మెడిసిన్స్ కాంబినేషన్‌లోనూ ఎఫెక్టివ్‌గా పనిచేస్తుందా? దాని ప్రభావం ఏ మేరకు ఉంది? అనే అంశాలపై ఈ పరిశోధన జరిగింది. ఈ అధ్యయనం రిజల్ట్స్ చాలా ఆశ్చర్యంగా ఉన్నాయని పరిశోధకులు వెల్లడించారు. కేవలం శరీర బరువు తగ్గించడమే కాకుండా, హార్మోనల్ ప్రొఫైల్‌ను మాడ్యూలేట్ చేసి ఫాస్టింగ్ బ్లడ్ షుగర్‌ను తగ్గించడంలో ప్రభావవంతంగా పని చేస్తుందని గుర్తించారు.

**ట్రైగ్లిజరైడ్ స్థాయిని కూడా తగ్గిస్తుంది..** ఈ ఔషధం హార్మోన్ల ప్రొఫైల్, లిపిడ్ ప్రొఫైల్, ట్రైగ్లిజరైడ్ స్థాయిని కూడా నియంత్రిస్తుందని అధ్యయనంలో గుర్తించారు. లెప్టిన్ మార్క్‌ను కూడా తగ్గిస్తుంది. ట్రైగ్లిజరైడ్, కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉంటే ఆరోగ్యానికి మంచిది కాదు. కంట్రోల్ లిపిడ్ ప్రొఫైల్ గుండె జబ్బులను దూరంగా ఉంచుతుంది. అయితే హార్మోన్ల ప్రొఫైల్‌లో ఆటంకాలు నిద్రకు అంతరాయం కలిగిస్తాయి.

**మూడు నెలల్లో కంట్రోల్‌లో ఉంటుంది..** మూడు నెలల్లో రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుందని గుర్తించింది. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు డయాబెటిస్ లక్షణాలతో పోరాడతాయని స్పష్టం చేసింది.

ఏ మూలికలతో తయారు చేశారు..

BGR-34 ఆయుర్వేద ఔషధం తయారు చేయడానికి అనేక మూలికలను వినియోగించారు. దీని తయారీలో తిప్పతీగ, విజయ్‌సర్, ధరుహరిదా, మంజిష్ఠ వంటి మూలికలు వాడారు.

# వైట్ రైస్ బదులుగా రాత్రుళ్లు చపాతీలు తింటున్నారా?



బరువును నియంత్రణలో ఉంచేందుకు, బాడీని ఫిట్‌గా ఉంచుకోవడానికి ఇటీవల చాలామంది రాత్రివేళల్లో వైట్ రైస్‌కు బదులుగా చపాతీలు తింటుంటారు. అయితే బరువును కంట్రోల్‌లో పెట్టుకునేందుకు ఇలా ఉన్నఫలంగా రాత్రి వేళల్లో వైట్ రైస్ మానేయడం మంచిది కాదని డాక్టర్లు అంటున్నారు. డైట్‌లో భాగంగా ఒక పూట మొత్తంగా రైస్ మానేయడం కంటే.. అన్నం తక్కువ తీసుకుని.. ఆ స్థానంలో చపాతీలు తినాలని సూచన.

ఇదిలా ఉంటే.. రాత్రుళ్లు వేడివేడిగా చపాతీలు చేసుకుని తినడం కంటే.. నిల్వ ఉన్న చపాతీలు తింటే ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. అలాగే అప్పటికప్పుడు చేసిన చపాతీల్లో నూనె కంటెంట్ తక్కువగా ఉండేలా చూసుకోవాలని సూచిస్తున్నారు. సాధారణంగా ఎక్కువ సేపు నిల్వ ఉండే ఆహార పదార్థాలలో పోషకాలు అంతమైపోతాయి.

అయితే చపాతీలు, రోటీలు ఎంత ఎక్కువ సేపు నిల్వ ఉంటే ఆరోగ్యానికి అంత మంచిదని డాక్టర్లు తెలిపారు. అందుకే రాత్రిపూట నిల్వ ఉంచిన చపాతీలు తినాలని.. అలా తినడం వల్ల బ్లడ్ ప్రెషర్, అల్సర్స్, గ్యాస్ వంటి కడుపు సంబంధిత రోగాలు దరికి చేరవని వైద్య నిపుణులు అంటున్నారు. మరోవైపు రక్త హీనతతో బాధపడుతున్న వారికి కూడా చపాతీలు తినడం వల్ల ఎంతో ఉపయోగం ఉంటుందట.

# రోజూ మొబైల్ వాడితే.. బ్రెయిన్ ట్యూమర్ వస్తుందా..?



ఈ మధ్యకాలంలో ఫేస్‌బుక్‌లో ఒక పోస్ట్ వైరల్ అవుతుంది. రోజు సెల్‌ఫోన్ వాడితే.. బ్రెయిన్ ట్యూమర్ వచ్చే రిస్క్ 40 పెరుగుతుందని ఓ పోస్ట్ పెట్టారు. యాంటీ- రేడియేషన్ గ్యాడ్జెట్స్ అమ్మే ఈఎంఎఫ్ ప్రొటెక్షన్ సంస్థ ఈ పోస్ట్ క్రియేట్ చేసింది.. ఆ పోస్ట్‌ను సమర్థిస్తూ.. పేస్‌బుక్‌లో మరికొన్ని పోస్టులు కూడా పెడుతున్నారు. అసులు ఈ పోస్ట్‌లో ఎంత నిజం ఉంది. ఫోన్లు వాడితే..

**బ్రెయిన్ ట్యూమర్ అంటే ఏమిటి..?**

ట్యూమర్ అంటే.. నియంత్రణ లేకుండా, అసాధారణంగా కణాలు పెరిగిపోవటం. ఇవన్నీ ఒక ముద్దలా తయారవుతుతాయి. సాధారణంగా మన శరీరంలో కణాలు ఒక దశకు వచ్చాక చనిపోతాయి. వీటిని భర్తీ చేయడానికి, కొత్త కణాలు పుడతాయి. కొన్నిసార్లు ఈ ప్రక్రియ దెబ్బతింటుంది. పాత, దెబ్బతిన్న సెల్స్ మరణించకపోయినా వాటి స్థానంలో కొత్త కణాలు పుట్టుకొస్తుంటాయి. ఇవే ఒకదగ్గర పోగుపడుతూ చివరికి ట్యూమర్‌లా మారతాయి. బ్రెయిన్‌లోనూ ట్యూమర్ రావచ్చు. దీన్నే బ్రెయిన్ ట్యూమర్ అంటారు. మెదడు కణితులు అక్కడే పుట్టుకురావొచ్చు (ప్రైమరీ). కొన్ని కణితులు ఇతర అవయవాల నుంచి వచ్చి మెదడులో ప్రవేశించవచ్చు (సెకండరీ). వీటినే బ్రెయిన్ మెటాస్టాటిస్ ట్యూమర్లనీ అంటారు. బ్రెయిన్ ట్యూ మర్ ఉంటే తలనొప్పితో పాటు వాంతులూ వస్తాయి. వికారం అధికంగా ఉంటుం ది. ఫిట్స్, కాళ్లు, చేతులు బలహీనంగా ఉండటం, చూపు మందగించడంతో పాటు వినికిడి సమస్య కూడా ఏర్పడుతుంది.

**సెల్ ఫోన్ రేడియేషన్, బ్రెయిన్ ట్యూమర్‌కు లింక్ ఉందా..?**

దీనికి కచ్చితమైన ఆధారాలు లేవు. సెల్‌ఫోన్ రేడియేషన్ బహుశా క్యాన్సర్ కారకం అని2011లో ఇంటర్నేషనల్ ఏజెన్సీ ఫర్ రీసెర్చ్ ఆన్ క్యాన్సర్ వెల్లడించింది. బ్రెయిన్ క్యాన్సర్, సెల్ ఫోన్ వాడకంపై పరిశోధనలు చేయడానికి ఎన్నో సవాళ్లు ఉన్నాయని వర్కింగ్ గ్రూప్ శాస్త్రవేత్తలూ అంటున్నారు. సెల్ ఫోన్ వాడకం, బ్రెయిన్ ట్యూమర్ మధ్య సంబంధం ఉందా, లేదా అనే విషయాన్ని తెలుసుకోవడానికి ఎన్నో అధ్యయనాలు జరిగాయి. వీటిలో ముఖ్యంగా చెప్పుకోవాల్సింది.. డానిష్ రీసెర్చ్, కోహార్ట్ స్టడీ, మిలియన్ ఉమెన్స్ స్టడీ, ఇంటర్‌ఫోన్ స్టడీస్ గురించి. ఈ అధ్యయనాలలో సెల్ ఫోన్ రేడియేషన్.. బ్రెయిన్ ట్యూమర్‌కు కారణం అవుతాయని ఎలాంటి ఆధారాలు చూపలేకపోయాయి.

సెల్ ఫోన్ రేడియేషన్ మన ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతాయని ఎలాంటి ఆధారాలు చూపలేదు. కొత్తగా గుర్తించిన ఆరోగ్య ప్రమాదాలపై యూరోపియన్ కమీషన్ 2015 నియమించిన శాస్త్రీయ కమిటీ కూడా రేడియోఫ్రీక్వెన్సీ ఎలక్ట్రోమాగ్నెటిక్ రేడియేషన్‌కు ఎఫెక్ట్ అయితే.. బ్రెయిన్ ట్యూమర్ రిస్క్ పెరగదని స్పష్టం చేసింది. సెల్‌ఫోన్ వాడితే.. బ్రెయిన్ ట్యూమర్ రిస్క్ పెరుగుతుందని ఎలాంటి ఆధారాలు లేవని వెల్లడిస్తున్నారు.

# ఏం తింటున్నామని కాదు..ఎలా తింటున్నామన్నదే ముఖ్యం



బరువు పెరగడం వల్ల ఇబ్బంది పడే వారు ప్రతి ఒక్క గింజను లెక్కించి తింటారు. ప్రజలు బరువు తగ్గడం పట్ల చాలా నిమగ్నమై ఉంటారు. వారు ప్రతి ఒక్క బైట్‌లోని క్యాలరీల సంఖ్యను లెక్కిస్తూనే ఉంటారు. ఆహారంలో తక్కువ కేలరీలు తీసుకోవడం వల్ల బరువు తగ్గడం ప్రభావవంతంగా ఉంటుందనేది నిజం, కానీ మీరు తినడం, త్రాగడం మానేయాలని దీని అర్థం కాదు. పోషకాహార నిపుణుడు భక్తి కపూర్ ఇన్‌స్టాగ్రామ్‌లో బరువు పెరగడానికి కేలరీలు కారణమని రాశారు. తక్కువ కేలరీల తీసుకోవడం పరిస్థితిని మరింత క్లిష్టతరం చేస్తుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, వివిధ ఆహారాల వినియోగం ఆకలి, హార్మోన్లపై వేర్వేరు ప్రభావాలను కలిగి ఉంటుంది. అన్ని ఆహారాలలో ఒకే కేలరీలు ఉండవు. నిజం చెప్పాలంటే మీరు కూడా కేలరీలను లెక్కించే బదులు, బరువు తగ్గడానికి కొన్ని ప్రత్యేక పద్ధతులను అనుసరించవచ్చు.

కేలరీలను లెక్కించకుండా కొన్ని సులభమైన పద్ధతులను అనుసరించడం ద్వారా మీరు బరువును తగ్గించుకోవచ్చు. ఈ పద్ధతులు హార్మోన్లను ఆప్టిమైజ్ చేస్తాయి, ఆకలిని అణచివేస్తాయి. జీవక్రియను పెంచుతాయి. నిపుణులు మీరు మీ కేలరీలను పిచ్చిగా పర్యవేక్షించాల్సిన అవసరం లేని మూడు మార్గాలను సూచిస్తున్నారు.

**ప్లేట్‌ను ఇలా సిద్ధం చేయండి:** మీరు బరువును నియంత్రించాలనుకుంటే, ప్లేట్‌లో పూర్తి పోషకాలను చేర్చుకోండి. ప్లేట్‌లో ఒక సర్వింగ్ ప్రొటీన్, ఒక సర్వింగ్ పిండి పదార్థాలు, ఒక సర్వింగ్ కూరగాయలు, తక్కువ ఫ్యాట్ ఉన్న ఆహారంను సిద్ధం చేసుకోండి. ప్లేట్‌లో ఈ పోషకాలన్నీ తింటూ.. మంచి ఆహారం తీసుకుంటే మీ బరువు అదుపులో ఉంటుంది.

**నెమ్మదిగా తినండి.. కడుపు నిండిన వెంటనే ఆపివేయండి:** నిపుణుల అభిప్రాయం ప్రకారం, బరువు తగ్గాలనుకునే వారు ఆహారాన్ని కనీసం 10 సార్లు నమిలి తినాలి. ప్లేట్ నిండుగా ఉంది కాబట్టి మీరు తినాలి అని ఆలోచించడం మానేయండి. కడుపు నిండిన తర్వాత కూడా ఎక్కువ తింటే స్థూలకాయం పెరుగుతుంది.

**సాధారణ మార్పులు చేయండి, బరువు నియంత్రణలో ఉంటుంది:** మీ ఆహారంలో కొన్ని సాధారణ మార్పులు చేయడం ద్వారా, మీరు మీ బరువును సులభంగా నియంత్రించవచ్చు. నిపుణులు సాధారణంగా తీసుకునే కొన్ని ఆహారాలను తక్కువ కేలరీల ఆహారాలుగా మార్చాలని సూచిస్తున్నారు. మీరు చిన్న సేర్విన్గ్స్లో ఆహారాన్ని తీసుకుంటారు.

# 'ఓటేశాం.. ఇక వెళ్లొస్తాం!' సొంతూరు నుంచి పట్నానికి బయల్దేరిన ఆంధ్రా జనం



అమరావతి: ఓట్ల పండక్కి సొంత ఊరికి వచ్చిన ప్రజలు అదే రోజు సాయంత్రానికి తిరిగి పట్నం బాటపట్టారు. కార్లు, బస్సులు, లారీలు ఏ వాహనం దొరికితే అది పట్టుకొని హైదరాబాద్‌కు బయల్దేరారు. దీంతో హైదరాబాద్ వైపు వచ్చే రహదారుల్లో ఒక్కసారిగా రద్దీ పెరిగింది. ఎన్టీఆర్ జిల్లా చిల్లకల్లు టోల్‌గేట్ వద్ద సాధారణంగా రోజుకు 20 వేలకు పైగా వాహనాలు హైదరాబాద్ వైపు వెళుతుంటాయి. అయితే సోమవారం మాత్రం సాయంత్రం 6.30 గంటలకే వీటి సంఖ్య 35 వేలకు పైగా పెరిగింది. మిగిలిన రహదారుల్లోనూ ఇదే పరిస్థితి. రద్దీ అంతకంతకు పెరుగుతోంది. ఆంధ్రప్రదేశ్‌లో సోమవారం జరిగిన ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు సిటీ నుంచి సుమారు 6 లక్షల మంది ఆంధ్రాకు చేరుకున్నట్లు అంచనా. ఇది ప్రతీయేట సంక్రాంతి సమయంలో ఉండే రద్దీతోపొల్చితే మరోవైపు సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు వివిధ దేశాల నుంచీ కూడా ప్రవాసాంధ్రులు పెద్దఎత్తున ఏపీకి తరలివచ్చారు. మరికొందరైతే 3, 4 నెలలు ముందుగానే సొంతూరుకి చేరుకుని, ముమ్మరంగా ప్రచారంలో పాల్గొన్నారు. కొన్ని చోట్ల సోమవారం ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు పోలింగ్ కేంద్రాల వద్ద ఓటరు లు బారులు తీరి ఓటేశారు. వీరిలో అధికశాతం మంది సోమవారం సాయంత్రానికే తిరుగు ప్రయాణమయ్యారు.

42 బస్సుల్లో కదలి వచ్చిన యువత తమ ప్రియతమ నేతను ఎన్నుకోవాలన్న దృఢ సంకల్పంతో ఐటీ ఉద్యోగులు పోలింగ్ కేంద్రాలకు భారీగా తరలివచ్చారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గానికి చెందిన యువత పెద్ద సంఖ్యలో హైదరాబాద్‌లో ఉద్యోగాలు చేస్తున్నారు. వీరంతా సోమవారం సొంత ఖర్చులతో 42 బస్సుల్లో వచ్చారు. మలికిపురంలో దిగి.. అక్కడి నుంచి వ్యక్తిగత వాహనాల్లో సొంత ఊళ్లకు వెళ్లిమరీ ఓటేశారు. వీరిలో కొత్తగా ఓటుహక్కు వచ్చిన వారే అధికంగా ఉండటం విశేషం.

# జూన్ 4న ఓట్ల లెక్కింపు.. అప్పటి వరకూ ఆగాల్సిందే!



తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో లోక్‌సభ ఎన్నికలు ముగిశాయి. అటు ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికలు కూడా ఎట్టకేలకు పూర్తయ్యాయి. పోటాపోటీగా సాగిన ఎన్నికల సమరం ముగిసినట్లైంది. ఇక ఓట్ల లెక్కింపు కోసం నేతలు 20 రోజులపాటు ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొన్నది. లోక్‌సభ ఎన్నికలు మొత్తం ఏడు దశల్లో జరుగుతున్న సంగతి తెలిసిందే. ఇప్పటి వరకు నాలుగు దశలు పూర్తయ్యాయి. మిగతా మూడు దశలు కూడా పూర్తైన తర్వాత దేశవ్యాప్తంగా జూన్ 4 (మంగళవారం) ఓట్ల లెక్కింపును చేపట్టనున్నారు. తెలంగాణలో లెక్కింపు కేంద్రాలలో ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గానికి 14 టేబుల్స్ చొప్పున ఏర్పాటు చేయనున్నారు.

500 పోలింగ్ కేంద్రాల కంటే ఎక్కువ ఉన్న అసెంబ్లీ నియోజకవర్గాల్లో టేబుల్స్ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. ఈవీఎంలతో పాటు 500 పోస్టల్ బ్యాలట్ ఓట్లకు ఒక టేబుల్‌ను అదనంగా ఏర్పాటు చేయనున్నారు. వివిధ ప్రాంతాల్లో పోలైన పోస్టల్ బ్యాలట్‌లను ఆయా నియోజకవర్గాల్లోని రిటర్నింగ్ అధికారుల ఆధ్వర్యంలో భద్రపరిచారు. రాష్ట్రవ్యాప్తంగా 44 కేంద్రాల్లో ఓట్లను లెక్కించ నున్నారు. ఇప్పటికే స్ట్రాంగ్‌రూంల వద్ద బందోబస్తు ఏర్పాటు చేశారు. కేంద్ర బలగాలతోపాటు సీసీ కెమెరాల నిఘాలో పర్యవేక్షిస్తున్నారు.

**ఫలితాల టెన్షన్.. ఉపశమనం కోసం నేతల ట్రిప్పులు**

ప్రజలు ఎవరిని తమ ప్రతినిధిగా ఎన్నుకున్నారో తెలియాలంటే మరో మూడు వారాలు ఆగాల్సిందే. లోక్‌సభ ఎన్నికల్లో ప్రజా తీర్పు ఏ విధంగా ఉండబోతుందనే టెన్షన్ నుంచి ఉపశమనం కోసం నేతలు జాలీగా ట్రిప్‌లు ప్లాన్ చేస్తున్నారు. ఎగ్జిట్ పోల్స్ తెలియాలన్నా జూన్ 1వ తేదీ వరకు ఆగాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రచార హడావుడి, మైకుల హోరు, రోడ్ షోలు, ర్యాలీలు, సభలు, సమావేశాలతో హోరెత్తించిన ఫలితాలు వచ్చేలోపు కాస్త సేదతీరేందుకు సిద్ధమవుతున్నారు. దీనిలో భాగంగా కొందరు విదేశాలకు వెళ్లేందుకు పయణమవుతుంటే మరికొందరేమో స్వదేశంలోనే పర్యాటక ప్రాంతాలకు కనీసం రెండు, మూడు వారాల పాటు గడపాలని ప్రణాళికలు వేసుకుంటున్నారు. ఒకటి రెండు వారాలపాటు తమను కలవడానికి కూడా ఎవరూ రావొద్దని ఆదేశిస్తున్నారు. మే 17 నుంచి ఐరోపా పర్యటనకు వెళ్లేందుకు ఏపీ ముఖ్యమంత్రి జగన్ సిద్ధమవుతున్న సంగతి తెలిసిందే.

# ఐదు నెలల పసికందు ప్రాణాలను మింగేసిన పెంపుడు కుక్క..




దారుణం చోటుచేసుకుంది.. ముక్కుపచ్చలారని చిన్నారి ఉసురు తీసింది.. ఓ పెంపుడు కుక్క. ఒక్కసారిగా ఐదు నెలల పసివాడిపై దాడిచేసిన కుక్క.. పీక్కుతింది. ఒక్కసారిగా బాబుపై దాడి చేసి ముఖాన్ని కొరికి కొరికి చంపేసింది. ఈ దారుణం తెలంగాణలోని వికారాబాద్ జిల్లా తాండూరులో జరిగింది. తాండూరు బసవేశ్వర్ నగర్లో నివసిస్తున్న దత్తు-లావణ్య దంపతులకు ఐదు నెలల బాబు ఉన్నాడు. వీళ్లు ఓ శునకాన్ని పెంచుకుంటున్నారు. ఈ క్రమంలో మంగళవారం ఉన్నట్టుంది ఆ కుక్క చిన్నోడిపై విరుచుకుపడింది. ముఖంపై రక్తంకారేలా దారుణంగా కొరికేసింది. పెంపుడు కుక్క దాడిలో ఆ పసివాడు తల్లడిల్లాడు. ఇంతలో కేకలు విని తల్లిదండ్రులు హుటాహుటిన పరిగెత్తుకొచ్చారు. కానీ అప్పటికే జరగాల్సిన ఘోరం జరిగిపోయింది. విగతజీవిగా మారిన పసివాడిని చూసి గుండెలు పలిగేలా రోదించారు తల్లిదండ్రులు..

ఇంటికి కాపలా ఉంటుందని పెంచుకున్న కుక్క.. చిన్నోడిని పొట్టనపెట్టుకోవడంతో బంధువులు, స్థానికులు ఆగ్రహంతో ఊగిపోయారు. ఆ శునకాన్ని కొట్టికొట్టి చంపేశారు.

తాము కంటికి రెప్పలా చూసుకుంటున్న చిన్నారిని కుక్క ప్రాణాలు తీయడంతో చిన్నారి తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు శోకసముద్రంలో మునిగిపోయారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది.

# ఘోరం.. టోల్ ఫీజు అడిగినందుకు మహిళా సిబ్బందిని కారుతో ఢీ కొట్టాడు!



టోల్ ఫీజు అడిగినందుకు ఓ వాహనదారుడు అక్కడి మహిళా సిబ్బందిని కారుతో ఢీ కొట్టాడు. ఈ ఘటన ఉత్తరప్రదేశ్‌లోని ఢిల్లీ-మీరట్ ఎక్స్‌ప్రెస్‌వేపై ఉన్న కాశీ టోల్ ప్లాజా వద్ద జరిగింది. ఫాస్టాగ్ లేకపోవడంతో డబ్బులు చెల్లించాలని సిబ్బంది అడిగారు. దాంతో కారు డ్రైవర్ వారితో వాగ్వాదానికి దిగాడు. అనంతరం దుర్భాషలాడుతూ వాహనం ముందు నిల్చున్న మహిళపైకి దూసుకెళ్లాడు. ఈ ఘటనలో ఆ ఉద్యోగిని తీవ్రంగా గాయపడింది.

"ఢిల్లీ నుంచి వచ్చిన వాహనదారుడు మా టోల్ ప్లాజా సిబ్బందితో అనుచితంగా ప్రవర్తించాడు. టోల్ ఫీజు అడిగినందుకు మా సిబ్బందిని కారుతో పాటు ఈడ్చుకెళ్లాడు. ఈ ఘటనలో మహిళా సిబ్బందికి తీవ్ర గాయాలయ్యాయి. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలి" అని కాశీ టోల్ ప్లాజా మేనేజర్ అనిల్ శర్మ మీడియాతో మాట్లాడుతూ అన్నారు. ఈ షాకింగ్ ఘటన తాలూకు వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

# అనకాపల్లి చేరుకున్న ఈవీఎంలు








**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లా లో పోలింగ్ పూర్తయిన తరువాత ఆరు నియోజకవర్గాల నుండి పోలింగ్ అధికారులు సిబ్బంది మంగళవారం తెల్లవారుజామున తిరిగి వచ్చారు మండలంలోని శంకరం గ్రామం కలెక్టరేట్ దగ్గరనున్న ఫ్యూచర్ వరల్డ్ పాఠశాలలో ఉన్న రిసెప్షన్ సెంటర్ కు ఈవీఎంలును చేర్చారు.

# మ్యాచ్ బాల్‌ను దొంగిలించాలని చూసిన అభిమాని



ఈడెన్ గార్డెన్స్ వేదికగా ఆదివారం జరిగిన కోల్‌కతా నైట్ రైడర్స్, ముంబై ఇండియన్స్ మ్యాచ్‌లో చోటు చేసుకున్న ఓ ఘటన తాలూకు వీడియో తాజాగా బయటకు వచ్చింది. ఓ అభిమాని మ్యాచ్ బాల్‌ను దొంగిలించాలని చూడటం వీడియోలో ఉంది. తన చేతికి అందిన బాల్‌ను ఆ ఫ్యాన్ ఏకంగా తన ప్యాంట్‌లో వేసుకున్నాడు. తోటి ప్రేక్షకులు ఎంత చెప్పినా.. అతడు తిరిగి బాల్ ఇవ్వలేదు. వెంటనే అక్కడికి వచ్చిన పోలీసులు అతని వద్ద నుంచి బాల్ తీసుకున్నారు. అనంతరం అభిమానిపై పోలీసులు చేయి చేసుకోవడం వీడియోలో ఉంది.

ఇక వర్షం కారణంగా ఈ మ్యాచ్ ఆలస్యంగా ప్రారంభమైన విషయం తెలిసిందే. అలాగే 16 ఓవర్లకు కుదించిన ఈ మ్యాచ్‌లో కేకేఆర్ 18 పరుగుల తేడాతో విజయం సాధించింది. దీంతో ఈ సీజన్ లో ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించిన తొలి జట్టుగా కోల్ కతా నిలిచింది.

గుజరాత్ టైటాన్స్‌తో మ్యాచ్ కూడా వర్షం వల్ల రద్దు కావడంతో కేకేఆర్ ఖాతాలో మరో పాయింట్ చేరింది. దీంతో ప్రస్తుతం 13 మ్యాచుల్లో (9 విజయాలు) 19 పాయింట్లతో అగ్రస్థానంలో ఉంది.

# భూమి లేదా నేల రకాలు వాటి వివరాలు



చెన్నా ప్రణాళిక
(బి. ఏ, ఎల్. ఎల్. బి)
ఎన్.బి. ఎం. న్యాయ కళాశాల విద్యార్థి

ఇటీవలికాలంలో మనవజీవితంలో భూమి లేదా నేల యొక్క ప్రాముఖ్యత చాలా ఉంది. కొందరికి వారు కలిగివున్న భూమి లేదా నేల పేర్లు, వాటి వివరాలు కూడా తెలియని వారు చాలా మందే ఉన్నారని చెప్పొచ్చు. మరి వాటి వివరాలను ప్రజల అవగాహన కోసం వివరించే ప్రయత్నం చేద్దాం.

**గ్రామ కంఠం:** గ్రామంలో నివసించేందుకు కేటాయించిన భూమిని గ్రామ కంఠం అంటారు. ఇది గ్రామానికి చెందిన ఉమ్మడి స్థలం. ఇందులో ప్రభుత్వ సమావేశాలు, సభలు కూడా ఏర్పాటు చేసుకోవచ్చు గ్రామ కంఠం భూ వివరాలు పంచాయతీ రికార్డుల్లో ఉంటాయి.

**అసైన్డ్‌భూమి:** భూమిలేని నిరుపేదలు సాగు చేసుకునేందుకు, ఇండ్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం మంజూరు చేసిన భూమి. దీనిని వారసత్వ సంపదగా అనుభవించాల్సిందే తప్ప ఇతరులకు అమ్మడం, బదలాయించడం కుదరదు.

**ఆయకట్టు** : ఒక నీటి వనరు కింద సాగయ్యే భూమి మొత్తం విస్తీర్ణాన్ని ఆయకట్టు అంటారు.

**బంజరు భూమి (బంచరామి):** గ్రామం, మండల పరిధిలో ఖాళీగా ఉండి ప్రజావసరాల కోసం ప్రభుత్వం నిర్దేశించిన భూమి. దీనిని రెవెన్యూ రికార్డుల్లో ప్రత్యేక గుర్తులతో సూచిస్తారు.

**అగ్రహారం:** పూర్వకాలంలో బ్రాహ్మణులకు శిస్తు లేకుండా తక్కువ శిస్తుతో ఇనాంగా ఇచ్చిన గ్రామం లేదా అందులోని కొంత భాగాన్ని అగ్రహారం అంటారు.

**దేవళ్ ఇనాం:** దేవాలయ ఇనాం భూమి. దేవాలయాల నిర్వహణ కోసం పూజారుల పేరునగానీ, దేవాలయం పేరున కేటాయించిన భూమి.

**అడంగల్ (పహాణీ):** గ్రామంలోని సాగు భూముల వివరాలు నమోదు చేసే రిజిస్టర్‌ను అడంగల్ (పహాణీ) అంటారు. ఆంధ్ర ప్రాంతంలో అడంగల్ అనీ, తెలంగాణలో పహాణీ అని పిలుస్తారు. భూమికి సంబంధించి చరిత్ర మొత్తం ఇందులో ఉంటుంది. భూముల కొనుగోలు, అమ్మకాలు, సాగు చేస్తున్న పంట వివరాలు ఎప్పటికపుడు ఇందులో నమోదు చేస్తారు.

**తరి:** సాగు భూమి

**ఖుష్కి:** మెట్ట ప్రాంతం

**గెట్టు:** పొలం హద్దు

**కౌల్దార్:** భూమిని కౌలుకు తీసకునేవాడు

**కమతం** : భూమి విస్తీర్ణం

**ఇలాకా** : ప్రాంతం

**ఇనాం** : సేవలను గుర్తించి ప్రభుత్వం ఇచ్చే భూమి

**బాలోతా ఇనాం** : భూమిలేని నిరుపేద దళితులకు ప్రభుత్వం ఇచ్చే భూమి

**సర్ఫేఖాస్** : నిజాం నవాబు సొంత భూమి

**సీలింగ్** : భూ గరిష్ఠ పరిమితి

**సర్వే నంబర్** : భూముల గుర్తింపు కోసం కేటాయించేది

**నక్షా** : భూముల వివరాలు తెలిపే చిత్రపటం

**కబ్జాదార్** : భూమిని తన ఆధీనంలో ఉంచుకుని అనుభవించే వ్యక్తి

**ఎన్‌కంబరెన్స్ సర్టిఫికెట్ (ఈసీ)** : భూ స్వరూపాన్ని తెలియజేసే ధ్రువీకరణ పత్రం. 32 ఏళ్లలోపు ఓ సర్వే నంబర్ భూమికి జరిగిన లావాదేవీలను తెలియజేసే దాన్ని ఈసీ అంటారు.

**ఫీల్డ్ మెజర్‌మెంట్ (ఎఫ్ఎంబీ) బుక్** : దీన్నే ఎఫ్ఎంబీ టిపన్ అని కూడా అంటారు. గ్రామ రెవెన్యూ రికార్డుల్లో ఎఫ్ఎంబీ ఒక భాగం. ఇందులో గ్రామంలోని అన్ని సర్వే నంబర్లు, పట్టాలు, కొలతలు ఉంటాయి.

**బందోబస్తు** : వ్యవసాయ భూములను సర్వే చేసి వర్గీకరణ చేయడాన్ని బందోబస్తు అంటారు.

**బీ మెమో** : ప్రభుత్వ భూమిని ఆక్రమించుకుని సాగు చేసుకుంటున్న వ్యక్తి శిస్తు, జరిమానా చెల్లించాలని ఆదేశించే నోటీస్‌ను బీ మెమో అంటారు.

**పోరంబోకు** : భూములపై సర్వే చేసే నాటికి సేద్యానికి పనికిరాకుండా ఉన్న భూములు. ఇది కూడా ప్రభుత్వ భూమే.

**ఫైసల్ పట్టీ** : బదిలీ రిజిస్టర్

**చౌఫస్లా** : ఒక రెవెన్యూ గ్రామంలో ఒక రైతుకు ఉన్న వేర్వేరు సర్వేనంబర్ల భూముల పన్ను ముదింపు రికార్డు.

**డైగ్లాట్** : తెలుగు, ఇంగ్లిష్ భాషల్లో ముద్రించిన శాశ్వత ఏ-రిజిస్టర్.

**విరాసత్/ఫౌతి** : భూ యజమాని చనిపోయిన తర్వాత అతడి వారసులకు భూమి హక్కులు కల్పించడం.

**కాస్తు** : సాగు చేయడం

**మింజుములే** : మొత్తం భూమి.

**మార్ట్‌గేజ్** : రుణం కోసం భూమిని కుదవపెట్టడం.

**మోకా** : క్షేత్రస్థాయి పరిశీలన (స్పాట్‌ఇన్‌స్పెక్షన్).

**పట్టాదారు పాస్ పుస్తకం** : రైతుకు ఉన్న భూమి హక్కులను తెలియజేసే పుస్తకం.

**టైటిల్ డీడ్** : భూ హక్కు దస్తావేజు, దీనిపై ఆర్డీవో సంతకం ఉంటుంది.

**ఆర్వోఆర్ (రికార్డ్స్ ఆఫ్ రైట్స్)** : భూమి యాజమాన్య హక్కుల రిజిస్టర్.

**ఆర్ఎస్సార్** : రీ సెటిల్‌మెంట్ రిజిస్టర్ లేదా శాశ్వత ఏ రిజిస్టర్.

**పర్మినెంట్ రిజిస్టర్** : సర్వే నంబర్ల వారీగా భూమి శిస్తులను నిర్ణయించే రిజిస్టర్. సేత్వార్ స్థానంలో దీన్ని ప్రవేశపెట్టారు.

**సేత్వార్** : రెవెన్యూ గ్రామాల వారీగా మొదటి సారి చేసిన భూమి సర్వే వివరాలు, పట్టాదారుల వివరాలు తెలిపే రిజిస్టర్. ఇది 1953 దాకా అమలులో ఉంది. తర్వాత ఖాస్రా పహాణీ అందుబాటులోకి వచ్చింది.

**సాదాబైనామా:** భూ క్రయ విక్రయాలకు సంబంధించి తెల్లకాగితంపై రాసుకొనే ఒప్పంద పత్రం.

**దస్తావేజు** : భూముల కొనుగోళ్లు, అమ్మకాలు, కౌలుకు ఇవ్వడం లాంటి ఇతరత్ర లావాదేవీలను తెలియజేసే పత్రం.

**ఎకరం** : భూమి విస్తీర్ణం కొలమానం. 4840 చదరపు గజాల స్థలంగానీ, 100 సెంట్లు (ఒక సెంటుకు 48.4 గజాలు)గానీ, 40గుంటలు (ఒక గుంటకు 121 గజాలు)ను ఎకరం అంటారు. ఆంధ్రా ప్రాంతంలో సెంటు, తెలంగాణలో గుంట అని అంటారు.

**అబి** : వానకాలం పంట

**ఆబాది** : గ్రామకంఠంలోని గృహాలు లేదా నివాస స్థలాలు

**అసైన్‌మెంట్** : ప్రత్యేకంగాకేటాయంచిన భూమి

**శిఖం** : చెరువు నీటి నిల్వ ఉండే ఏరియా విస్తీర్ణం

**బేవార్స్** : హక్కుదారు ఎవరో తెలియకపోతే దాన్ని బేవార్స్ భూమి అంటారు.

**దో ఫసల్** : రెండు పంటలు పండే భూమి

**ఫసలీ** : జులై 1నుంచి 12 నెలల కాలన్ని ఫసలీ అంటారు.

**నాలా** : వ్యవసాయేతర భూమి

**ఇస్తిఫా భూమి** : పట్టదారు స్వచ్ఛందంగా ప్రభుత్వపరం చేసిన భూమి.

ఇలా భూమి లేదా నేలకు రకరకాల పేర్లు ఉన్నాయి.

# జనం మనసు దోచుకున్న జనసేన.. అత్యధిక స్థానాల్లో గెలుపుపై ధీమా



అమరావతి: ఎన్నికల్లో పోటీ చేసిన 2 లోక్‌సభ స్థానాల్లోనూ గెలుపు సాధ్యమని జనసేన అంచనా వేసింది. 21 అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేయగా 18 చోట్ల గెలుపు తథ్యమని, 3 చోట్ల గట్టిపోటీ ఉందని పార్టీ అంతర్గత అంచనాలు పేర్కొంటున్నాయి. పోలింగు పూర్తయ్యాక పరిస్థితుల్ని విశ్లేషించి, క్షేత్రస్థాయి సమాచారం ఆధారంగా పార్టీ వర్గాలు ఈ లెక్కలు వేశాయి. ప్రభుత్వ వ్యతిరేకత స్పష్టంగా కనిపించిందని సమాచారం. పార్టీ అధినేత పవన్‌కల్యాణ్ పోటీ చేసిన పిఠాపురంలో మెజారిటీ ఎంత వస్తుందనే దానిపై అంచనాలు వేసుకుంటున్నారు. భారీ మెజారిటీ వస్తుందనే ధీమాతో పార్టీ శ్రేణులు ఉన్నాయి. పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ బరిలో నిలిచిన తెనాలిలోనూ గెలుపు ఖాయంగా మారింది. అక్కడ వైకాపా ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ వ్యవహరించిన తీరు సంచలనమైంది. ఆయన పోలింగ్ కేంద్రంలో ఓటరును కొట్టడంతో నియోజకవర్గంలో వైకాపాకు మరింత ప్రతికూల పరిస్థితి ఏర్పడింది. పాలకొండ, పోలవరం వంటి ఎస్టీ రిజర్వు నియోజకవర్గాల్లో జనసేన పోటీకి దిగింది. తొలుత అక్కడ గట్టి పోటీ కనిపించినా చివరకు రెండు స్థానాల్లోనూ పార్టీకి సానుకూల వాతావరణం ఏర్పడింది. రాజోలులో జనసేనకు మద్దతు ఏకపక్షంగా లభించిందని క్షేత్రస్థాయి సమాచారం. గన్నవరంలో కొంతమేర పోటీ ఎదురైందని చెబుతున్నారు. రాజానగరంలో తొలుత గట్టిపోటీ ఉంటుందని భావించినా చివరకు సానుకూల పరిస్థితులు ఏర్పడ్డాయి. ఉమ్మడి పశ్చిమగోదావరి, కృష్ణా, విశాఖపట్నం జిల్లాల్లో జనసేన పోటీ చేసిన ప్రతి స్థానంలోనూ గెలుస్తుందని పార్టీ వర్గాలు పేర్కొంటున్నారు. నెల్లిమర్లలో తొలుత ఇబ్బందికర పరిస్థితులు ఉన్నా క్రమేణా అభ్యర్థి మాధవి... తెదేపా శ్రేణులతో కలిసి పని చేయడం, ఆ పార్టీ ఇన్‌ఛార్జి పూర్తిస్థాయిలో సహకరించడం కలిసొచ్చింది. ప్రస్తుత సమాచారం ప్రకారం పి.గన్నవరం, రైల్వేకోడూరు, తిరుపతి శాసనసభ నియోజకవర్గాల్లో ప్రత్యర్థుల నుంచి గట్టి పోటీ ఎదురైందని సమాచారం. వీటిలో కొద్ది మెజారిటీతోనైనా బయటపడతామనే ధీమాతో పార్టీ వర్గాలు ఉన్నాయి.

మచిలీపట్నం లోక్‌సభ నియోజకవర్గంలో పూర్తి అనుకూల పరిస్థితులున్నాయని అంచనా. కాకినాడ లోక్‌సభ స్థానంలో కొంతమేర క్రాస్ ఓటింగ్ జరిగినట్లు తెలిసింది. కాకినాడ గ్రామీణ, పిఠాపురం అసెంబ్లీ నియోజకవర్గాల్లో జనసేన బరిలో నిలవడం, పార్టీ అధినేత పిఠాపురంలో పోటీ చేయడం ఇక్కడ లోక్‌సభ అభ్యర్థికి అనుకూలాంశాలయ్యాయి. సామాజికవర్గంతో పాటు తెదేపా, భాజపా పొత్తు ఈ లోక్‌సభ నియోజకవర్గంలో జనసేనకు సానుకూలమైంది. అన్ని నియోజకవర్గాల్లోనూ పార్టీ క్యాడర్, యువత ఎంతో ఉత్సాహంగా పనిచేశారు. కూటమి మద్దతు ఇచ్చిన అనేక నియోజకవర్గాల్లో తెదేపా, భాజపా అభ్యర్థులకు జనసేన యువత అండగా నిలిచారు. కొన్నిచోట్ల ఇబ్బంది పెడుతున్న ప్రత్యర్థులను క్యాడర్ గట్టిగా ఢీకొంది. పార్టీ అధినేత పవన్‌కల్యాణ్ పోలింగ్ తర్వాత చాలా ఉత్సాహంగా ఉన్నారని సమాచారం.

**తీర్పు అద్భుతంగా ఉండబోతోంది**

'ఓటర్ల తీర్పు అద్భుతంగా ఉండబోతోంది. వైకాపా పాలన పోవాలని, జనసేన, తెదేపా, భాజపా కూటమి ప్రభుత్వం రావాలని ప్రజలు ఎదురు చూస్తున్నారు. ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టుకునేందుకు జనం బారులు తీరి ఓటు హక్కు వినియోగించుకోవడం స్ఫూర్తిదాయకం. మాట ఇచ్చినట్లుగా ప్రజలు కోరుకున్న రీతిలో సంక్షేమం, అభివృద్ధితో ముందుకు వెళ్తాం. గుంటూరు జిల్లా తెనాలిలోని బాలికోన్నత పాఠశాలలో ఓటు వేశా' అని జనసేన నేత నాదెండ్ల మనోహర్ చెప్పారు.

## పాక్ ప్రభుత్వ కంపెనీలన్నింటిని ప్రైవేటీకరిస్తాం: ప్రధాని షెహబాజ్



దేశంలోని వ్యూహాత్మక కంపెనీలు మినహా అన్ని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరిస్తామని పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ పేర్కొన్నారు. దేశాన్ని తీవ్రమైన ఆర్థిక సమస్యల నుంచి బయటపడేయటానికి ఈ నిర్ణయం తీసుకొన్నట్లు వెల్లడించారు. నష్టాల్లో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలపై సమావేశం నిర్వహించిన అనంతరం ఈ ప్రకటన చేశారు. సోమవారం ఐఎంఎఫ్‌తో దీర్ఘకాలం సాయంపై చర్చించిన అనంతరం ప్రైవేటీకరణ దశగా ప్రధాని నిర్ణయం వెలువడటం గమనార్హం.

ఇప్పటి వరకు తీవ్ర నష్టాల్లో ఉన్న సంస్థలు మాత్రమే పాక్ ప్రభుత్వ ఆధీనంలో ఉన్నాయి. ఇక ఐఎంఎఫ్ సుదీర్ఘకాలంగా ఆ దేశాన్ని ప్రైవేటీకరణ దిశగా నిర్ణయం తీసుకోవాలని ఒత్తిడి చేస్తోంది. ఈ నేపథ్యంలో మంగళవారం ప్రధాని కార్యాలయం నుంచి కీలక ప్రకటన వెలువడింది. "లాభాల్లో ఉన్నా.. నష్టాల్లో ఉన్నా సరే ప్రభుత్వ రంగ కంపెనీలు మొత్తాన్ని ప్రైవేటీకరిస్తాం" అని దానిలో పేర్కొన్నారు. ఇప్పటికే పాక్ అంతర్జాతీయ ఎయిర్‌లైన్స్ సంస్థ విక్రయ ప్రక్రియను వేగవంతం చేసింది.

గత నెలాఖరులో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పాక్‌కు మరో 1.1 బిలియన్ డాలర్ల రుణాన్ని ఇచ్చేందుకు అంతర్జాతీయ ద్రవ్య నిధి ఎగ్జిక్యూటివ్ బోర్డు ఆమోదముద్ర వేసింది. 3 బిలియన్ డాలర్ల ప్యాకేజీపై పాకిస్థాన్, ఐఎంఎఫ్ మధ్య జరిగిన ఒప్పందం ఏప్రిల్‌తో ముగిసింది. ఈ క్రమంలోనే చివరి విడతగా రుణాన్ని మంజూరుచేసేందుకు అంగీకారం లభించింది. కాగా.. ఒప్పందంలో భాగంగా ఇప్పటికే పాక్ రెండు విడతల్లో 1.9 బిలియన్ డాలర్లను అందుకుంది.

## దాడిని మర్యాద పూర్వకంగా కలిసిన సీఎం రమేష్





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** సార్వత్రిక ఎన్నికలు ముగిసిన సందర్భంగా తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి సీఎం రమేష్ మంత్రి దాడి వీరభద్ర రావు ని, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ ని స్థానిక గవరపాలెంలోని వీరభద్ర రావు స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎన్నికల సరళి పై చర్చించారు. వీరితోపాటు సీఎం రమేష్ సోదరుడు రాజేష్ , తనయుడు రిత్విక్ తదితరులు ఉన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్





**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** నియోజకవర్గంలో యలమంచిలి మున్సిపాలిటీ, మండలం, రాంబిల్లి, అచ్యుతాపురం, మునగపాక మండలాల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని ఆర్వో కె.మనోరమ తెలిపారు. ఉదయం సుమారు 6 గంటలకు మాక్ పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో పార్లమెంట్, అసెంబ్లీ స్థానాలకు వేర్వేరుగా ఈ మాక్ పోలింగ్ ను నిర్వహించారు. పోలింగ్పై బూత్ ఏజెంట్లకు పోలింగ్ ఆఫీసర్ అవగాహన కల్పించారు. ఈవీఎంలో ఓటు, వీవీప్యాట్లో ఒకే విధంగా వస్తుందో లేదో ఏజెంట్స్ పరిశీలించుకున్నారు.అయితే నాలుగు మండలాల్లో గల 246 పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 7 గం.ల నుంచి ప్రారంభమవ్వగా పోలింగ్ జరగగా 6 గం.ల వరకు 67.98 శాతం ఓట్లు నమోదయ్యాయని,పూర్తిస్థాయి పోలింగ్ శాతం ఎన్నికల సిబ్బంది నివేదికల రిసీవింగ్ తర్వాత తెలుస్తుందన్నారు. పోలింగ్ ప్రశాంతంగా జరగడానికి సహకరించిన ప్రజలు,ఎన్నికల అధికారులు, పోలీస్ సిబ్బంది,ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన భద్రతా దళాలు, యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ వి ఎం లు సీల్ చేసిననంతరం జిల్లా కేంద్రమైన అనకాపల్లిలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్లకు ఈవిఎం ప్యాడ్ లను అత్యంత కట్టు భద్రతతో తరలించారు.

## ఉత్తరప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం ఆరుగురు మృతి



హాపుర్ : ఉత్తరప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఆరుగురు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదం సోమవారం అర్థరాత్రి జరిగింది. ఈ ఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. హాపూర్ జిల్లాలోని నేషనల్ హైవే 09పై అల్లాభక్ష్‌పూర్ టోల్‌ప్లాజా సమీపంలో వద్ద సోమవారం అర్థరాత్రి 12.30 గంటల సమయంలో కారు నడుపుతున్న ఓ డ్రైవర్ అదుపుతప్పి డివైడర్‌ను ఢకొట్టి.. ఎదురుగా వస్తున్న ట్రక్కును ఢకొట్టాడు. ఈ ప్రమాదంలో కారులోని ప్రయాణీకులు ఆరుగురు అక్కడిక్కడే మృతి చెందారు. కారు పూర్తిగా ధ్వంసమైంది. పోలీసులు తీవ్రంగా శ్రమించి మృతదేహాలను కారులో నుంచి బయటకు తీశారు. మృతులందరూ ఘజియాబాద్‌కి చెందినవారని, వారంతా మొరాదాబాద్‌కు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. మృతుల్లో అనుపమ్, అంకిత్, జీతు, శంకర్, సందీప్, ఓ గుర్తు తెలియని వ్యక్తి ఉన్నాడని పోలీసులు పేర్కొన్నారు. ఇక ఈ ప్రమాదంలో మీరట్‌లోని దలుహెరా నివాసి సచిన్ తీవ్రంగా గాయపడగా.. పోలీసులు అతన్ని చికిత్స కోసం మీరట్‌లోని ఆసుపత్రికి తరలించారు.

## మాజీ మంత్రి దాడి వీరభద్ర రావుని మర్యాదపూర్వకంగా కలిసిన సీఎం రమేష్

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** సార్వత్రిక ఎన్నికలు ముగిసిన సందర్భంగా తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి సీఎం రమేష్ మాజీ మంత్రి దాడి వీరభద్ర రావు ని, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ ని గవరపాలెంలోని వీరభద్ర రావు స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎం రమేష్, వీరభద్రరావు ఎన్నికల సర వీరితోపాటు సీఎం రమేష్ సోదరుడు పిఎం రాజేష్ మరియు తనయుడు రిత్విక్ తదితరులు ఉన్నారు.

# ముంబయిలో గాలి దుమారం

## హోర్డింగ్ కూలిన ఘటనలో 14కు చేరిన మృతులు



దేశ ఆర్థిక రాజధాని ముంబయిలో గాలివాన బీభత్సం సృష్టించింది. ఘట్‌కోపర్‌లో హోర్డింగ్ కూలిన ఘటనలో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. ఈ ఘటనలో ఇప్పటి వరకూ 14 మంది మృత్యువాతపడినట్టు అధికారులు వెల్లడించారు. మరో 70 మందికిపైగా గాయపడినట్టు తెలిపారు. ఘట్‌కోపర్‌లోని సమతా నగర్‌లో సాయంత్రం 4.30 గంటల ప్రాంతంలో 100 అడుగుల ఎత్తైన ఇనుప బిల్‌బోర్డ్ ఈదురుగాలులకు కూలి పక్కనే ఉన్న రైల్వే పెట్రోల్ పంపుపై పడింది. దీంతో హోర్డింగ్ కింద పలువురు చిక్కుకుని తీవ్రంగా గాయపడ్డారు.

వారిని చికిత్స కోసం వివిధ ఆస్పత్రులకు అధికారులు తరలించారు. హోర్డింగ్ కింద చిక్కుకున్న పలువుర్ని బయటకు తీయడానికి ఎన్డీఆర్ఎఫ్, అగ్నిమాపక సిబ్బంది తీవ్రంగా శ్రమించారు. హోర్డింగ్‌ను క్రేన్లు, గ్యాస్ కట్టర్ల సాయంతో ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందం పైకిలేపింది. అటు, ఘటనా స్థలిని మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే సందర్శించారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తరఫున రూ.5 లక్షల చొప్పున పరిహారాన్ని ప్రకటించారు. కాగా, అనుమతి లేకుండా ఈ హోర్డింగ్ ఏర్పాటుచేసినట్టు ముంబయి నగరపాలక సంస్థ అధికారులు తెలిపారు.

పెట్రోల్ బంకులో ఉన్న కార్ల, ద్విచక్రవాహనాలపై ఇనుప బోర్డు కూలిపోవడంతో ప్రాణనష్టం అధికంగా ఉంది. ప్రత్యక్ష సాక్షి మాట్లాడుతూ.. 'ఓ సంస్థకు చెందిన భారీ హోల్డింగ్ కూలి పెట్రోల్ పంపుపై పడిపోయిన సమయంలో నేను అక్కడే ఉన్నాను.. అక్కడి ఉన్న కార్లు, బైక్‌లు దాని కింద చిక్కుకున్నాయి.. బాధితులు బయటకు రావడానికి మేము సాయం చేశాం.. కొందరు త్రుటిలో తప్పించుకున్నారు' అని చెప్పారు.

మరోవైపు, వడాలాలోని బర్కత్ అలీ నాకాలో శ్రీజీ టవర్ సమీపంలో నిర్మాణంలో ఉన్న మెటల్ పార్కింగ్ టవర్ రోడ్డుపై కూలింది. ఈ ఘటనలో ఇద్దరు గాయపడగా.. 8 వాహనాలు దెబ్బతిన్నాయి. ముంబయి విమానాశ్రయంలో విమానాల రాకపోకలను నిలిపివేసి.. సుమారు 15 విమానాలను దారి మళ్లించారు. సాయంత్రం 5.03 గంటలకు రన్‌వే కార్యకలాపాలను పునరుద్ధరించారు.

## బ్యాలెట్ బాక్స్‌ల భద్రతపై కృష్ణా జిల్లా ఎస్పీ : కలెక్టర్ సమీక్ష



**మచిలీపట్నం (కృష్ణా జిల్లా):** సార్వత్రిక ఎన్నికలు -2024 పోలింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో పూర్తికాగా, ఓటింగ్ అనంతరం బ్యాలెట్ బాక్స్‌ను భద్రపరచబోయే కృష్ణ విశ్వవిద్యాలయాన్ని మంగళవారం ఉదయం జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి ఐపిఎస్, జిల్లా కలెక్టర్ డికె.బాలాజీ ఐఏఎస్ తో కలిసి సందర్శించి అక్కడి ఏర్పాట్లను సమీక్షించారు. కృష్ణ విశ్వవిద్యాలయం వద్ద ఏర్పాటు చేసిన బందోబస్తు కు ఎంత మంది సిబ్బందిని వినియోగిస్తున్నది, అక్కడ తీసుకున్న అదనపు సౌకర్యాలు, చుట్టుపక్కల ప్రాంతాలను పరిశీలించి, పోలీస్ అధికారులకు బ్యాలెట్ బాక్స్ లు భద్రత గూర్చి పలు సూచనలు చేశారు. కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యేంతవరకు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఏ చిన్న అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా పటిష్ట భద్రతను కల్పించాలని, మూడంచెల పటిష్ట భద్రత నడుమ ఈవిఎంలకు రక్షణ కల్పిస్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్క సిబ్బంది అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ ఆదేశించారు. ఎస్పీ తోపాటు స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ జేవీ రమణ, చల్లపల్లి సిఐ నాగప్రసాద్, ఆర్ఐ సతీష్, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## గాయపడిన ఆదిత్యను పరామర్శించిన రామకృష్ణ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక రింగ్ రోడ్డు లో మధ్యాహ్నం ద్విచక్ర వాహనంపై వెళ్తున్న పొన్నాడ రవికుమార్ కుమారుడు ఆదిత్య ప్రమాదానికి గురవడంతో దినేష్ ఆర్థోపెడిక్ క్లినిక్ లో చికిత్స పొందుతున్న ఆదిత్య ను కూటమి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి కొణతాల రామకృష్ణ పరామర్శించి బాబు త్వరగా కోలుకోవాలని ఆదిత్య కుటుంబానికి మనో ధైర్యాన్ని కల్పించారు.

## మండలంలో పలు గ్రామాల్లో నేడు విద్యుత్ నిలిపివేత

**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** 32/11 కెవి దార్లపూడి సబ్ స్టేషన్ పరిధిలో 11 కెవి కొత్తలి,ఏటికొప్పాక ఫీడర్ లకు సంబంధించి లైన్ నిర్వహణ పనులు, మరమ్మత్తుల నిమిత్తం నేడు,గురువారాలలో ఉదయం 10 గం.ల నుంచి మధ్యాహ్నం 12 వరకు, మరలా మధ్యాహ్నం 2గం.ల నుంచి సాయంత్రం 6 గం. ల వరకు యలమంచిలి మండలంలో కొత్తలి, పేరంటాళ్లపాలెం, ములకలాపల్లి, మన్యంపాలెం గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయనున్నట్లు విద్యుత్ అధికారి ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ కె.రాజశేఖర్ మంగళవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ సరఫరా నిలుపుదల చేసే ప్రదేశాలలో అవకాశం ఉన్న చోట ప్రత్యామ్నాయంగా ఉదయం 6 గం.ల నుండి 10 గం.ల వరకు అలాగే మధ్యాహ్నం 12 గం.ల నుండి 2 గం.ల వరకు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు విద్యుత్ సరఫరా చేస్తామన్నారు. ఈ విషయాన్ని వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

## మోస్ట్ వాంటెడ్ పీపుల్ స్మగ్లర్ 'ది స్కార్పియన్' అరెస్ట్



ఐరోపా : ఐరోపా, బ్రిటన్‌లోకి వేల సంఖ్యలో మనుషులను అక్రమ రవాణా చేసిన కింగ్‌పిన్ 'ది స్కార్పియన్'ను ఎట్టకేలకు ఇరాక్‌లో యుకె పోలీసులు అరెస్టు చేశారు. ఇటీవల బ్రిటన్‌కు చెందిన బిబిసి చేసిన ఇన్వెస్టిగేషన్‌లో అతడిని ఇరాక్‌లోని సులేమానియా సిటీలో గుర్తించారు. దీని ఆధారంగా యూకేకు చెందిన నేషనల్ క్రైమ్ ఏజెన్సీ ఇరాక్‌లోని కుర్దిస్థాన్ ప్రాంతంలో అతడిని అరెస్టు చేసింది. అతడి గ్యాంగ్ ఏకంగా 10 వేల మందిని అక్రమంగా ఇంగ్లీష్ ఛానెల్ దాటించి బ్రిటన్‌లోకి చేర్చి ఉంటుందని అంచనా. స్కార్పియన్ అసలు పేరు బర్జాన్ మాజిద్.

**అన్న మొదలుపెట్టిన మానవ అక్రమ రవాణా**

వాస్తవానికి 2006లో మాజిద్ కూడా యుకె లోకి అక్రమంగానే ప్రవేశించాడు. అతడిని దాదాపు 11 ఏళ్లు జైల్లో ఉంచి చివరికి ఇరాక్‌లో వదిలేశారు. ఆ తర్వాత తన అన్న మొదలుపెట్టిన మానవ అక్రమ రవాణాను అతడు కొనసాగించాడు. మాజిద్‌పై బెల్జియం కోర్టులో కేసు ఉంది అయితే కోర్టుకు హాజరుకాకుండా తప్పించుకొని తిరుగుతున్నాడు. ఆ కేసులో ఇప్పటికే న్యాయస్థానం 10 ఏళ్ల జైలు శిక్ష, 9,6,800 యూరోల ఫైన్‌ను విధించింది. ముందుగా మాజిద్‌ను మొబైల్ నెంబర్ ఆధారంగా గుర్తించారు. పోలీసులు అక్రమ వలసదారులను అరెస్టు చేసిన సమయంలో వారి మొబైళ్లలో ఒక నెంబర్ తరచూ కనిపించేది. దానికి స్కార్పియన్ అని పేరు గానీ, బొమ్మ గాని గుర్తుగా పెట్టుకొని సేవ్ చేసేవారు.

**రెండేళ్లుగా ఆ గ్యాంగ్‌లో 26మంది అరెస్ట్**

కుర్దిస్థాన్‌లో ఇంట్లో మాజిద్ ఉండగా యుకె అధికారులు వెళ్లి అరెస్టు చేశారు. అతడిపై ఉన్న నేరాలను ముందుగా దర్యాప్తు చేస్తామని, ఆ తర్వాత ఐరోపా దేశాల్లో నిందితుడిని ప్రశ్నించేందుకు అధికారులకు అనుమతినిస్తామన్నారు. ఈ గ్యాంగ్ 2016-21 మధ్యలో భారీ స్థాయిలో మానవ అక్రమ రవాణాకు పాల్పడిందని అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే గత రెండేళ్లుగా ఆ గ్యాంగ్‌కు చెందిన దాదాపు 26 మందిని అరెస్టు చేశారు.

# సినిమా



## బన్నీ కొత్త ప్రాజెక్ట్ డేట్ ఫిక్సైందా?



'పుష్ప-2' తర్వాత ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ఏ డైరెక్టర్ తో పనిచేస్తాడు? అన్న దానిపై దాదాపు కన్పర్మేషన్ వచ్చేసినట్లే. 'జవాన్' తో పాన్ ఇండియాని షేక్ చేసిన అట్లీతోనే ఐకాన్ స్టార్ సినిమా ఉంటుందని ఆయన సన్నిహిత వర్గాల నుంచి కొన్ని నెలలుగా వినిపిస్తూనే ఉంది. ఆ ప్రాజెక్ట్ కి సంబంధించి అధికారిక ప్రకటన ఎప్పుడొస్తుందని? అభిమానులంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో అతి త్వరలోనే ఆ విషయం కూడా బయటకు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. తాజాగా ఆ సినిమాకి సంబంధించి మరో ఆసక్తికర విషయం లీకైంది. ఈ చిత్ర ప్రారంభోత్సవానికి ముహుర్తం పెట్టేసినట్లు ఫిలిం సర్కిల్స్‌లో వైరల్‌గా మారింది. జులై లో లాంఛనంగా సినిమా ప్రారంభించాలని సన్నాహాలు చేస్తున్నారుట. అటుపై రెండు నెలల గ్యాప్ అనంతరం రెగ్యులర్ షూటింగ్ కి వెళ్లేలా ప్రణాళికలు వేస్తున్నారుట. బన్నీ నటిస్తోన్న తాజా చిత్రం పుష్ప-2 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రిలీజ్ చేయాలని సన్నాహాలు చేస్తోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే చిత్రీకరణ ముగింపు దశకు చేరుకుంది. పహాద్ పాజిల్ పై కొన్ని కీలక సన్నివేశాలతో పాటు ఓ ఐటం పాట షూట్ కి రెడీ అవుతున్నారు. జూన్ నుంచి దానికి సంబంధించిన షూట్ ఉంటుందని తెలుస్తోంది. పహాద్ అదనంగా మళ్లీ పుష్ప-2 కి డేట్లు కేటాయిస్తుండటంతో ఆ పని జూన్ ముగింపుకల్లా పూర్తి చేయాలని సుకుమార్ ప్లాన్ చేస్తున్నారు. ఈ ప్రణాళిక అనుకున్న ప్రకారం అమలు పరిస్తే గనుక జులైలో అట్లీ సినిమా ప్రారంభమయ్యే అవకాశాలుంటాయి. లేదంటే లాంచింగ్ డిలే అయ్యే అవకాశం ఉంది. దీనికి సంబంధించి చిత్ర వర్గాలు అధికారికంగా స్పందిస్తే తప్ప క్లారిటీ రాదు. మరోవైపు బన్నీ కోసం త్రివిక్రమ్ కూడా ఎదురుచూస్తోన్న సంగతి తెలిసిందే. అనివార్య కారణాలతో ఆ కాంబో ప్రస్తుతానికి వాయిదా పడినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం బన్నీ పుష్ప-2 షూటింగ్ లో పాల్గొనడం లేదు. ఎన్నికల నేపథ్యంలో తన అనుకున్న వాళ్లకి బన్నీ మద్దతిచ్చిన సంగతి తెలిసిందే. ఎన్నికల ఫలితాలు జూన్ -4న విడుదల కానున్నాయి. అటుపై సోషల్ మీడియాలో బన్నీ రియాక్షన్ ఎలా ఉంటుంది? అన్న దానిపై అభిమానుల్లో ఆసక్తిగా కరంగా మారింది.

## పారితోషికంలో సౌత్ టాప్ 10 హీరోయిన్స్



క్రేజ్ ను బట్టి.. లుక్కు లక్కుతో పాటు ప్రతిభను బట్టి కూడా ఈరోజుల్లో కథా నాయికల పారితోషికాలు డిసైడ్ అవుతున్నాయి. అలా చూస్తే పారితోషికం లో సౌత్ లో టాప్ 10 కథానాయికల పారితోషికాలు షాకిస్తున్నాయి. చక్కనమ్మలు చుక్కలు చూపిస్తున్నారంటే అతిశయోక్తి కాదు. ఇటీవల సెలక్టివ్ గా స్క్రిప్టులు ఎంచుకుంటున్న స్టార్ హీరోయిన్ త్రిష ప్రస్తుతం మెగాస్టార్ చిరంజీవి విశ్వంభరలో నటిస్తోంది. త్రిష ఒక్కో సినిమాకి 10 కోట్ల రేంజులో పారితోషికం అందుకుంటోందని సమాచారం. కమల్ హాసన్- మణిరత్నం థగ్ లైఫ్ కోసం 12 కోట్లు డిమాండ్ చేసిందని కథనాలొచ్చాయి. తలైవిగా తమిళ పరిశ్రమను ఏల్తున్న నయనతార ఇటీవల జవాన్ హిందీ చిత్రంతో బ్లాక్ బస్టర్ అందుకుని 1000 కోట్ల క్లబ్ నాయిక అయింది. ఇండస్ట్రీలో ఎవర్ గ్రీన్ హీరోయిన్ గా ఒక్కో సినిమాకు 5-10 కోట్ల మధ్యలో పారితోషికం డిమాండ్ చేస్తోందని కథనాలొస్తున్నాయి. కేజీఎఫ్ - కేజీఎఫ్ 2లో నటించింది శ్రీనిధి శెట్టి. పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ల కథానాయికగా తనకంటూ ఒక రేంజ్ ఉంది. అయితే శ్రీనిధి సెలక్టివ్ గా స్క్రిప్టులను ఎంచుకుంటోంది. చివరిగా తమిళ చిత్రం కోబ్రాలో కనిపించిన ఈ బ్యూటీ తెలుగు చిత్రం - తెలుసు కదా లో సిద్దు జొన్నలగడ్డ, రాశి ఖన్నాతో కలిసి కనిపించనుంది. ఈ సినిమా స్థాయిని బట్టి పారితోషికం డిమాండ్ చేస్తోందట. తాత్కాలికంగా కిచ్చా 47 పేరుతో కిచ్చా సుదీప్ నటిస్తున్న తదుపరి చిత్రంలోను శ్రీనిధి నటిస్తోంది. శ్రీనిధి 5 కోట్ల రేంజులో డిమాండ్ చేస్తోందని కథనాలొస్తున్నాయి. పూజా హెగ్డే అంటే పెద్దగా పరిచయం అవసరం లేని పేరు. 2012లో అరంగేట్రం చేసిన ఈ బ్యూటీ ప్రస్తుతం భారతీయ చలనచిత్ర పరిశ్రమలో అగ్ర నాయిక. ప్రతి చిత్రానికి రూ. 5 కోట్లు సంపాదిస్తుంది. చివరిగా 2023లో సల్మాన్ యాక్షన్ కామెడీ చిత్రం కిసీ కా భాయ్ కిసీ కి జాన్ లో కనిపించింది. ప్రస్తుతం షాహిద్ కపూర్‌తో దేవా లో నటిస్తోంది. ఈ చిత్రం యాక్షన్ థ్రిల్లర్. ప్రఖ్యాత మలయాళ దర్శకుడు రోషన్ ఆండ్రూస్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నాడు. మరి సౌత్ లో విపరీతమైన ఫాలోయింగ్‌ను అస్వాధించిన అనుష్క ఇటీవల పరిమితంగా సినిమాల్లో నటిస్తోంది. దాదాపు రెండు దశాబ్దాల కెరీర్‌లో అద్భుత నట ప్రదర్శనలతో అభిమానులను నిరంతరం అలరించిన ఈ మేటి బ్యూటీ ఒక్కో సినిమాకు సుమారుగా రూ. 4-7 కోట్ల వరకు సంపాదిస్తుంది. అనుష్క శెట్టి చివరిగా తెలుగు రొమాంటిక్ కామెడీ చిత్రం మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టిలో కనిపించింది. ప్రస్తుతం మలయాళంలో కథనార్ - ది వైల్డ్ సోర్సెరర్ అనే సినిమాలో నటిస్తోంది. ఇందులో జయసూర్య, ప్రభుదేవా, వినీత్ కీలక పాత్రలలో నటిస్తున్నారు. రోజిన్ థామస్ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రస్తుతం దేశంలో అత్యంత డిమాండ్ ఉన్న నటీమణులలో రష్మిక మందన్న ఒకరు. గత ఎనిమిది సంవత్సరాలుగా ఈ యంగ్ బ్యూటీ తనకంటూ ఒక సముచిత స్థానాన్ని ఏర్పరుచుకుంది. నేషనల్ క్రష్ గా భారీగా అభిమానులను కలిగి ఉంది. 2016లో కన్నడ చిత్రం కిరిక్ పార్టీతో అరంగేట్రం చేసిన రష్మిక ఆ తర్వాత అనేక తమిళ, తెలుగు, కన్నడ, హిందీ చిత్రాలలో కూడా నటించింది. పుష్పలో శ్రీవల్లిగా అద్భుతంగా నటించి మెప్పించింది. రష్మిక ఒక్కో సినిమాకు సుమారుగా రూ. 5 కోట్లు వసూలు చేస్తుంది. అంతేకాకుండా బ్లాక్ బస్టర్ చిత్రం యానిమల్ కోసం 4 కోట్లు వసూలు చేసినట్లు కథనాలొచ్చాయి. ప్రస్తుతం సుకుమార్ - అల్లు అర్జున్ కాంబో మూవీ పుష్ప సీక్వెల్‌లో నటిస్తోంది. ఈ ఏడాది స్వాతంత్ర్య దినోత్సవం రోజున ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నారు. ఇంకా ధనుష్- నాగార్జునలతో శేఖర్ కమ్ముల చిత్రం కుబేరలో రష్మిక నటిస్తోంది. 2010లో అరంగేట్రం చేసిన సమంత రూత్ ప్రభు ఏ మాయ చేసావే, ఈగ, మెర్సల్, సూపర్ డీలక్స్, యు టర్న్ సహా ఎన్నో బ్లాక్ బస్టర్ చిత్రాలలో నటించింది. ఫ్యామిలీమ్యాన్ వెబ్ సిరీస్ .. పుష్ప ఊ అంటావా ప్రత్యేక గీతం సమంత రేంజును అమాంతం పెంచాయి. భారతీయ ప్రేక్షకుల అభిమాన నటీమణులలో ఒకరిగా వెలుగుతోంది. తమిళం, తెలుగు పరిశ్రమలలో తనదైన ముద్ర వేసిన సమంత తన బహుముఖ ప్రజ్ఞను నిరూపించుకుంది. ఒక్కో సినిమాకు దాదాపు 3 - 5 కోట్ల రూపాయల పారితోషికం అందుకుంటోంది. ఆరోగ్య సమస్యల కారణంగా పని నుండి విశ్రాంతి తీసుకున్న సమంత - టేక్ 20 పేరుతో తన సొంత ఆరోగ్య పోడ్‌కాస్ట్‌ను ప్రారంభించినట్లు ఇటీవల ప్రకటించింది. తదుపరి వెబ్ సిరీస్ సిటాడెల్: హనీ బన్నీ లో కనిపించనుంది. ఇందులో వరుణ్ ధావన్ కథానాయకుడిగా నటించారు. దర్శక ద్వయం రాజ్ & Dk దర్శకత్వం వహించారు. సామ్ తెలుగులో బంగారం సినిమాని కూడా ప్రకటించింది. ఈ సినిమాకి తనే నిర్మాత. 2005లో ఆరంగేట్రం చేసిన తమన్నా గత 19 సంవత్సరాలుగా పలు బ్లాక్ బస్టర్లలో నటించింది. రాజమౌళి బాహుబలిలో అవంతికగా నటించి మెప్పించింది. తమిళం, తెలుగు, హిందీ, కన్నడ భాషల్లో నటించింది. ఒక్కో సినిమాకు 4-5 కోట్ల రేంజులో పారితోషికాలు అందుకుంటోందని టాక్. అందాల రకుల్ ప్రీత్ సింగ్ ఇటీవల హిందీలో నటిస్తోంది. ఒక్కో సినిమాకు 2-3 కోట్ల రేంజులో అందుకుంటోంది. ఇతర భామల్లో 2 కోట్ల రేంజులో పారితోషికాలు అందుకుంటున్న వారిలో శ్రీలీల పేరు ఇటీవల వినిపిస్తోంది. కథానాయికల పారితోషికాలు: త్రిష- 10 కోట్లు నయనతార - 5-10 కోట్లు శ్రీనిధి శెట్టి- 7 కోట్లు పూజా హెగ్డే - 5 కోట్లు అనుష్క శెట్టి 4-7 కోట్లు రష్మిక మందన- 5 కోట్లు సమంత 3-5 కోట్ల మధ్యలో తమన్నా- 5 కోట్లు రకుల్ ప్రీత్ సింగ్ 2-3 కోట్లు.

## యంగ్ హీరోలకు తేజ సజ్జా 'హనుమాన్' బూస్ట్?



బాహుబలి ముందు బాహుబలి తర్వాత మార్పును స్పష్టంగా చూసాం. టాలీవుడ్ ప్రయోగం పాన్ ఇండియాలో సంచలన విజయం సాధించడంతో ఆ తర్వాత హిందీ చిత్రసీమ సహా సౌతిండియాలో భారీ ప్రయోగాలు చేసారు. అయితే వీటిలో మెజారిటీ ఫ్లాపులు ఎదురైనా కానీ, కేజీఎఫ్, కాంతార, పఠాన్, యానిమల్ లాంటి కొన్ని పాన్ ఇండియా బంపర్ హిట్లు ఉత్సాహాన్నిచ్చాయి. ఇటీవలే అంతగా ఇతర పరిశ్రమలకు పరిచయం లేని తేజ సజ్జా లాంటి తెలుగు యువహీరో హనుమాన్ చిత్రంతో సాధించిన విజయం అంతే గొప్ప స్ఫూర్తిని ఇచ్చింది. తెలుగు ట్యాలెంట్ ప్రశాంత్ వర్మ ఈ పరిమిత బడ్జెట్ చిత్రాన్ని పాన్ ఇండియాలో సక్సెస్ చేయడంలో తన పనితనం ఏమిటో చూపించాడు. మంచి కంటెంట్, మేకింగ్ సెన్స్ ఉంటే స్టార్‌డమ్ తో పని లేకుండా విజయం సాధించడం కష్టం కాదని నిరూపించాడు. ఇది చాలా మందికి స్ఫూర్తినిచ్చింది. ఇటీవల పలు పరిశ్రమల్లో హనుమాన్ స్ఫూర్తితో పాన్ ఇండియా సినిమాల్ని ప్రకటించడం ఆశ్చర్యపరిచింది. ఇరుగుపొరుగు భాషల్లో పలువురు అప్ కమ్ హీరోలు కూడా సూపర్ హీరోలుగా నటిస్తున్నారంటూ ప్రకటనలు వెలువడడం ఆశ్చర్యపరిచింది. తేజ సజ్జా హనుమాన్ తరహాలో బాలీవుడ్ యువహీరోలు, తమిళ హీరోలు కూడా ప్రయోగాలను ప్రారంభించారు. ఇప్పుడు హిందీ చిత్రసీమలో క్రేజీ హీరోగా వెలుగుతున్న కార్తిక్ ఆర్యన్ సూపర్ హీరోగా ప్రయోగం చేయబోతున్నాడనేది అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. కార్తీక్ ఆర్యన్.. అంతగా పరిచయం అవసరం లేని పేరు.. అతడి మనోహరమైన వ్యక్తిత్వం.. ఆకర్షణీయమైన చిరునవ్వుతో ప్రేక్షకులను ఆకర్షించి, బాలీవుడ్‌లో ప్రామిస్సింగ్ స్టార్ గా స్థిరపడ్డాడు. అతడు ప్రతిభావంతుడైన నటుడు మాత్రమే కాదు.. సోషల్ మీడియాలో భారీగా అభిమానులను కలిగి ఉన్నాడు. ఇటీవల అతడు ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన వీడియో అభిమానులు నెటిజనుల్లో ఉత్సుకతను రేకెత్తించింది. ఈ క్లిప్‌లో కార్తీక్ ఆర్యన్ సూపర్ హీరోయిక్ గా తన చుట్టూ ఎర్రటి బ్యాండ్‌లతో డ్రమటిక్ గా కనిపించాడు. ఈ వీడియోతో పాటు క్యాప్షన్‌లో లోడింగ్ అని రాశాడు. ఈ క్లిప్ చాలా ఊహాగానాలకు దారితీసింది. చాలా మంది అతడి తదుపరి ప్రయత్నం సూపర్ హీరో మూవీ అంటూ ఊహాగానాలు సాగించారు. నెటిజనుల్లో ఒకరు ఇలా రాసారు. బ్రహ్మాస్త్ర 2, క్రిష్ 4, శక్తిమాన్ అని వ్యాఖ్యానించగా.. మరొకరు రా వన్ పార్ట్ 2 .. ఆ రహే లగ్తా హై! అని వ్యాఖ్యానించారు. సూపర్ హీరో ఆర్యన్ అని మరొకరు ఊహించారు. ఒక అభిమాని కార్తీక్ సూపర్‌మ్యాన్ ఆర్యన్ అని కూడా పేర్కొన్నాడు. ఇటీవల కార్తిక్ ఆర్యన్ ఈ చిత్రంలో ప్రపంచ ఛాంపియన్ సేనా అగ్బెకోతో పోరాడతానని ఇన్ స్టా పోస్ట్ లో ప్రకటించాడు. అతడు ఛాంపియన్ సేనాతో ఉన్న ఫోటోను పోస్ట్ చేశాడు. ఈ ఫోటోలో ఆ ఇద్దరూ నవ్వుతూ జాలీగా కనిపించారు. స్లీవ్ లెస్ షర్ట్ వేసుకున్న కార్తీక్ కండలు మెలితిప్పి కనిపించాడు. అతను క్యాప్షన్‌లో రేపు ఈ హ్యాపీ బీస్ట్‌తో పోరాడబోతున్నాను. అసాసినేషన్.. అతడు నాపై ప్రపంచ ఛాంపియన్‌షిప్ పోరాటంలో తన కోపాన్ని వదులుకోడని నేను ఆశిస్తున్నాను అని రాసాడు. సేనా అగ్బెకో కార్తీక్ పోస్ట్‌కి ప్రత్యుత్తరం ఇస్తూ, హ్యాపీ బీస్ట్ .. దీనిని ఇలానే కొనసాగించడానికి ఒక మంచి మార్గం. మీరు మీ సొంత శక్తితో నన్ను ఎదుర్కోవడానికి ప్రయత్నించండి అని రాసారు. కార్తీక్ ఆర్యన్ ఈసారి భారీ ప్రయోగం చేయబోతున్నాడని దీనిని బట్టి అందరికీ అర్థమైంది. ఈసారి అతడు లార్జర్ దేన్ లైఫ్ పాత్రతో అభిమానులను అలరించబోతున్నాడు. కేవలం కార్తీక్ ఆర్యన్ మాత్రమే కాదు ఇరుగు పొరుగు పరిశ్రమల్లో చాలా మంది హీరోలు హనుమాన్ తరహాలో కొత్త కథలతో భారీ ప్రయోగాల కోసం ప్రయత్నిస్తున్నారన్న సమాచారం ఉంది. నేటి తరం హీరోల భారీ ప్రయోగాలు చూస్తుంటే, భవిష్యత్ సినిమా దశ దిశ ఎలా మారబోతున్నాయో ఊహించగలం. కార్తీక్ ఆర్యన్ ప్రస్తుతం హారర్ కామెడీ చిత్రం భూల్ భులయ్యా 3 కోసం చిత్రీకరణలో బిజీగా ఉన్నాడు.

## బోయపాటి మైండ్ లో ఇప్పుడా ఇద్దరు!





మాస్ డైరెక్టర్ బోయపాటి నెక్స్ ఏ హీరోతో పనిచేస్తారు? అన్న దానిపై సరైన క్లారిటీ లేదు. 'అఖండ'తో బ్లాక్ బస్టర్ అందుకున్నా అటుపై రిలీజ్ అయిన 'స్కంద'తో డీలా పడాల్సిన సన్నివేశం ఎదురైంది. రామ్ హీరోగా నటించిన ఈ సినిమా భారీ అంచనాల మధ్య రిలీజ్ అయినా వాటిని అందుకోవడంలో పూర్తిగా విఫలమైంది. దీంతో బోయపాటి తదుపరి ఏ హీరోతో సినిమా చేస్తారు? అన్న దానిపై సస్పెన్స్ నెలకొంది. మరోవైపు బాలయ్య తో 'అఖండ-2' ప్లాన్ చేస్తున్నట్లు ప్రచారం సాగుతుంది. కానీ అది ఇప్పుడే సాధ్యమవుతందా? అన్న దానిపై స్పష్టత లేదు. బాలయ్య 109వ సినిమాని ప్రస్తుతం బాబి తెరకెక్కిస్తున్నాడు. 110 ఛాన్స్ బోయపాటికి ఇవ్వడంలో బాలయ్యకి ఎలాంటి అభ్యంతరం ఉండదు? కానీ కథ కుదరాలి. బాలయ్య తో కొడితే హిట్ తప్ప మరో మాట ఉండకూడదు అన్నది ఆ ద్వయం నమ్మకం సహా అభిమానుల మాట కూడా అదే. కాబట్టి ఆషామాషీగా కథరాసి కంగారుగా చేయాల్సిన సినిమా కాదు. ఆ విషయంలో బోయపాటి ఏమాత్రం రాజీ పడరు. సమయం తీసుకున్నా బాలయ్య అభిమానులు కాలరెగరేసేలా ఉంటుంది? తప్ప మదత పెట్టేలా ఉండదు. మరి ఉన్న సమయలో బాలయ్యతో 'అఖండ-2' సాధ్యమవుతుందా? లేదా? అన్నది చూడాలి. అయితే బోయపాటి మాత్రం మరో ఇద్దరు హీరోలపై గురి పెట్టినట్లు తాజాగా వినిపిస్తోంది. వారే నేచురల్ స్టార్ నాని...యంగ్ హీరో నిఖిల్. నిఖిల్ ఇప్పటికే పాన్ ఇండియా స్టార్. 'కార్తికేయ-2'తో తానేంటో నిరూపించుకున్నాడు. ప్రస్తుతం పిరియాడిక్ స్టోరీ నేపథ్యంలో 'స్వయంభు' చేస్తున్నాడు. ఇది రిలీజ్ అయి హిట్ అయితే అతడి పాన్ ఇండియా మార్కెట్ రెట్టింపు అవుతుంది. అలాగే నాని కూడా 'దసరా'తో పాన్ ఇండియాలోకి అడుగు పెట్టాడు. మరి అది పాన్ ఇండయాకి కనెక్ట్ కాలేదు గానీ భారీ విజయం సాధించింది. దీంతో అతడిప్పుడు పాన్ ఇండియా సినిమా కోసం చూస్తున్నాడు.

ఈ నేపథ్యంలో బోయ పాటి కన్ను వాళ్లిద్దరిపై పడినట్లు ఫిలిం సర్కిల్స్ లో వినిపిస్తుంది. వాళ్లిద్దర్ని దృష్టిలో పెట్టుకుని ఒకే స్టోరీ సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. వాళ్లిద్దరిలో ఎవరో ఒకర్ని మెప్పించి లాక్ చేయాలన్నది బోయపాటి ప్లాన్‌గా తెలుస్తుంది. ఇద్దరిలో ఎవరు ఒకే చెప్పినా? వాళ్ల బిజీ షెడ్యూల్ అనంతరం పట్టాలెక్కించేలా ప్రణాళిక రచిస్తున్నట్లు ఇన్ సైడ్ టాక్ వినిపిస్తుంది. మరి ఈ ప్రచారంలో నిజమెంతో తెలియాలి.

## పాలక్ అందాల ఆరబోత.. వ్వాటే బ్యూటీ!



పాలక్ తివారీ.. బాలీవుడ్ టీవీ సీరియల్ సీనియర్ నటి శ్వేతా తివారీ కుమార్తెగా సినీ ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది. ఇప్పటి వరకు రెండే రెండు సినిమాల్లో యాక్ట్ చేసినా.. ప్రత్యేక గుర్తింపు మాత్రం సంపాదించుకుంది. సినిమాల రిజల్ట్ పక్కన పెడితే.. యాక్టింగ్ తో మంచి ప్రశంసలు అందుకుంది ఈ అమ్మడు. చెప్పాలంటే.. అందం, అభినయంతో తల్లికి మించి సినీ ఇండస్ట్రీలో అలరిస్తోంది పాలక్ తివారీ. మూడేళ్ల క్రితం హార్డీ సంధు మ్యూజిక్ వీడియో 'బిజిలీ బిజిలీ'తో ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది పాలక్ తివారీ. 2022లో మాంగ్తా హై క్యా అనే మరో మ్యూజిక్ వీడియోలో నటించింది. గత ఏడాది కండల వీరుడు సల్మాన్ ఖాన్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ కిసీ కా భాయ్ కిసీకి జాన్ సినిమాతో సిల్వర్ స్క్రీన్ పై తొలి సారి మెరిసింది. ఆ మూవీలో వెంకటేష్, జగపతిబాబు, పూజా హెగ్డే, షెహ్‌నాజ్ గిల్‌లతో పాటు కీలక పాత్ర పోషించింది పాలక్. అయితే కిసీ కా భాయ్ కిసీ కి జాన్ మూవీ బాక్సాఫీస్ వద్ద సరిగ్గా ఆడకపోయినా.. ఈ అమ్మడి నటనకు మంచి ప్రశంసలు లభించాయి. ఆ తర్వాత సంజయ్ దత్‌తో కలిసి సెకండ్ మూవీ చేసింది. హారర్ కామెడీ ఫిల్మ్ 'ది వర్జిన్ ట్రీ'లో నటించింది. ఇటీవల యూఎస్ పోలో అసోసియేషన్ కు భారతీయ మహిళల దుస్తుల బ్రాండ్ అంబాసిడర్‌గా నియమితులైంది. తొలి లేడీ అంబాసిడర్‌గా రికార్డ్ క్రియేట్ చేసింది. ప్రస్తుతం అవకాశాలు కోసం ఎదురు చూస్తున్న పాలక్ తివారీ.. అప్పుడప్పుడు ప్రైవేట్ పార్టీస్ లో మెరుస్తుంటోంది. టైట్ ఫిట్ డ్రెస్సులు వేసుకుని అందరి దృష్టి తనవైపు తిప్పుకుంటుంది. ఈవెంట్‌లో స్పెషల్ అట్రాక్షన్‌గా నిలుస్తుంటోంది. మరోవైపు, సోషల్ మీడియాలో ఓ రేంజ్‌లో అందాలు ఆరబోస్తుంటోంది. సెగలు పుట్టించే పోజులను తన ఫ్యాన్స్ తో పంచుకుంటూ ఉంటోంది. ఆఫర్స్ కోసం వేరే లెవెల్‌లో అందాలు వడిస్తోంది. తాజాగా కొత్త పిక్స్ షేర్ చేసింది పాలక్ తివారీ. క్రేజీ స్కర్ట్ లో హొయలు ఒలికిస్తోంది. ఎద అందాలతో కవ్విస్తోంది. నెట్టింట కుర్రాళ్ల మతులు పోగుడుతోంది. స్కిన్ షోతో ఫిదా చేస్తోంది. నవ్వుతోనే అందరినీ మాయ చేస్తోంది. అయితే పాలక్ కొత్త పిక్స్ చూసిన నెటిజన్లు.. గ్లామర్ డోస్ రోజురోజుకు పెరిగిపోతుందని అంటున్నారు. పిక్స్ అదిరిపోయాయని చెబుతున్నారు. గ్లామరస్ పిక్స్ తో ఈ భామకు అవకాశాలు క్యూ కడతాయో చూడాలి.

# వైసీపీ శ్రేణులతో "వాసుపల్లి"



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఓటు వినియోగించుకొని వైసిపి ప్రభుత్వానికి ఆశీర్వచనాలు అందజేసిన దక్షిణ ప్రజలందరికీ ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఆశీలమెట్ట పార్టీ కార్యాలయంలో సార్వత్రిక ఎన్నికల ఓటింగ్ ప్రక్రియ ముగింపు సందర్భంగా దక్షిణ వైసీపీ శ్రేణులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. వార్డుల్లో వైసిపి పై ఓటింగ్ ప్రభావం ఎంత వరకు జరిగింది.. ఎంత మెజార్టీ సాధిస్తామో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వాసుపల్లి మాట్లాడుతూ 47 రోజుల ఎన్నికల ప్రచారంలో కష్టపడిన ప్రతి కార్యకర్త నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. కష్టపడి వైసిపికి ఓటింగ్ శాతం పెంచారని, ప్రజల కూడా జగనన్న ప్రభుత్వం మళ్ళీ రావాలని కోరుకున్నట్లు తెలుస్తోం దన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు తోట పద్మావతి, కోడిగుడ్ల పూర్ణిమ శ్రీధర్, కోడూరు అప్పలరత్నం, చెన్నా జానకిరామ్, మాసిపోగు మేరీ జోన్స్, వార్డు అధ్యక్షులు, సీనియర్ నాయకులు, ఆలయ చైర్మన్లు, డైరెక్టర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్ట్రాంగ్ రూంలకు సీల్ పడింది



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం మన్యం జిల్లాలో స్ట్రాంగ్ రూం లకు సీల్ పడింది. స్ట్రాంగ్ రూంలను అత్యంత భద్రత మధ్య ఉద్యాన కళాశాలలో ఏర్పాటు చేశారు. సోమవారం పోలింగ్ అనంతరం ఉద్యాన కళాశాల వద్ద ఏర్పాటు చేసిన రిసెప్షన్ కేంద్రాలకు జిల్లాలోని నాలుగు నియోజక వర్గాల నుంచి ఇవియం లు, ఇతర ఎన్నికల సామగ్రి చేరుకుంది. ప్రతి పోలింగ్ కేంద్రం నుండి వచ్చిన ఇవియం లు, ఇతర ఎన్నికల సామగ్రి పూర్తి స్థాయిలో పరిశీలించి రిటర్నింగ్ అధికారులు, వారి సిబ్బంది తీసుకున్నారు. అన్ని ప్రక్రియలు పూర్తి అయిన తరువాత మంగళవారం పార్లమెంటరీ నియోజకవర్గ సాధారణ పరిశీలకులుగా ప్రమోద్ కుమార్ మెహర్థ, పార్లమెంటరీ నియోజకవర్గ పోలీసు పరిశీలకులు నయీం ముస్తఫా మన్సూరి, వివిధ పార్టీల ప్రతినిధులు సమక్షంలో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి నిశాంత్ కుమార్, పోలీస్ సూపరింటెండెంట్ విక్రాంత్ పాటిల్, జాయింట్ కలెక్టర్ మరియు అరకు పార్లమెంటరీ నియోజకవర్గ సహాయ రిటర్నింగ్ అధికారి ఎస్ ఎస్ శోబిక, పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి మరియు సాలూరు శాసన సభ నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి సి. విష్ణు చరణ్, సీతంపేట ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి మరియు పాలకొండ శాసన సభ నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి శుభం బన్సల్, పార్వతీపురం రెవిన్యూ డివిజనల్ అధికారి మరియు పార్వతీపురం శాసన సభ నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి కె.హేమలత, పాలకొండ రెవిన్యూ డివిజనల్ అధికారి మరియు కురుపాం శాసన సభ నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి వి వెంకట రమణ సీల్ వేసారు. పార్లమెంటు, శాసన సభ నియోజక వర్గాలకు వేరు వేరుగా స్ట్రాంగ్ రూం లను ఏర్పాటు చేసారు. స్ట్రాంగ్ రూం లలోనకు వివిధ పార్టీల ప్రతినిధులు వెళ్లి పరిశీలించిన అనంతరం సీల్ వేసారు. పార్టీల ప్రతినిధులు సీల్ పై సంతకాలు చేశారు. స్ట్రాంగ్ రూం లకు మూడంచెల భద్రత, బందోబస్తు కల్పించారు. మొదటి స్థాయిలో స్థానిక పోలీసులు, రెండవ స్థాయిలో రాష్ట్ర సాయుధ బలగాలు, మూడవ స్థాయిలో కేంద్ర సాయుధ బలగాల పహారా ఏర్పాటు చేసారు. రేయింబవళ్ళు పహారాతో పాటు సిసి కెమెరాలు ఏర్పాటు చేశారు. అంతక ముందు రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఉద్యాన కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో స్ట్రాంగ్ రూం ల ఏర్పాటు, వాటి భద్రత తదితర విషయాలను జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి నిశాంత్ కుమార్ వివరించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ప్రతి రోజు వచ్చి స్ట్రాంగ్ రూం లను పరిశీలించవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. వారికి గుర్తింపు కార్డులు జారీ చేస్తామని, వారికి నేరుగా ప్రవేశం ఉంటుందని ఆయన చెప్పారు. జిల్లాలో ప్రశాంతంగా సజావుగా ఎన్నికల నిర్వహణకు సహకరించిన రాజకీయ పార్టీలకు కృతజ్ఞతలు తెలిపారు.

పార్లమెంటరీ నియోజకవర్గ సాధారణ పరిశీలకులుగా ప్రమోద్ కుమార్ మెహర్థ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయన్నారు. స్వయంగా అనేక పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశామన్నారు. పోలింగ్ కేంద్రాలు పరిధిలో జరిగిన సరళిని పరిశీలించామని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జి కేశవ నాయుడు, ఎస్డిసి ఆర్ వి సూర్యనారాయణ, అదనపు ఎస్పీ డా. ఓ.దిలీప్ కిరణ్, ఏఎస్పీ సునీల్ షరోన్, వివిధ పార్టీల ప్రతినిధులు - వైస్సార్సీపీ ప్రతినిధులు పి.సత్యనారాయణ, జె. ఈశ్వర రావు (సాలూరు), ఎస్. శ్రీనివాస రావు., టీడీపీ ప్రతినిధులు బి. సీతారామ రావు, జి. వెంకట నాయుడు, పి. వెంకట నాయుడు (కురుపాం)., బీజేపీ ప్రతినిధులు అల్లూరి. పేర్రాజు, జనసేన ప్రతినిధి పి. లక్ష్మి, ఇండిపెండెంట్ నిమ్మక. జయరాజు, రాజ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మానవ విలువలు మనుగడకు మూలం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** గాయత్రీ విద్యా పరిషత్ కళాశాల ఎంవీపీ ఆడిటోరియంలో భాషా విభాగం ఆధ్వర్యంలో సంస్కృతం, హిందీ, తెలుగు విభాగం 10 రోజుల కార్యశాలను నిర్వహించారు. ప్రార్థనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.ఎస్. బోస్ ముఖ్య అతిథిగా విచ్చేశారు .ముఖ్య అతిథిగా తన ప్రసంగంలో మనిషి మనుగడకు ఆధారం ఉద్యోగం మాత్ర మే కాదని,నైతిక విలువలు గురించి తెలుసుకోవడం కూడా అవసరం,అది కేవలం భాషల ద్వారా సాధ్యమని చెపుతూ, ఆశీస్సులు అందించారు. గాయత్రి డిగ్రీ నిర్దేశకులు డా.ఆనంద్ అయ్యగారి మాట్లాడుతూ మనిషి జీవితంలో విలువల ప్రాముఖ్యతను వివరించారు, భాషా విభాగాధిపతి డా.వెంకటేశవ శర్మ మనిషి జీవితంలో భాషా ప్రాముఖ్యతను తెలియజేసారు , కార్యక్రమ సంచాలన ఆంగ్ల భాషా విభాగానికి చెందిన డా.ఎ.సాయిబాల చేసారు. గాయత్రి విద్యా పరిషత్,హిందీ విభాగానికి చెందిన డా.అనిత వందన సమర్పణ చేశారు.తెలుగు భాషా విభాగాధిపతి డా.యి.వి.ఎస్ శాస్త్రి గారు తెలుగు భాషా పరిచయం, నిత్య స్తోత్రాలు, సంస్కృత విభాగాధిపతి, సరళ సంస్కృతం, హిందీ విభాగానికి చెందిన డా.అనిత, డా.రమణి హిందీ భాషా ప్రాముఖ్యతను తెలియజేసారు.

అనేక కళాశాల నుంచి విద్యార్థులు, అధ్యాపకులు విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.

# ప్రజలు పట్టం కట్టింది టిడిపికే



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ప్రజా చైతన్యమే వైసిపి పాలనకు చరమగీతం పాడి టిడిపి పార్టీ కి పట్టం కట్టే విధంగా సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికలలో కూటమి అభ్యర్థుల కు రాష్ట్రమంతా తమ ఓట్లతో నిరూపించారని రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలు, బిసి నాయకురాలు పెదపాటి కళ్యాణి పేర్కొన్నారు.

సోమవారం జరిగిన పోలింగ్ అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు,కేంద్ర లో నరేంద్ర మోడీ తప్పకుండా విజయం సాధించను న్నారని అన్నారు. రాష్ట్ర లో130 నుండి150 పైగా సీట్లు టిడిపి జనసేన బిజెపి కూటమి కి రాబోతున్నాయని చెప్పారు. నియోజకవర్గంలో జనసేన నాయకులు ఉమ్మడి పార్టీ అభ్యర్థి నిజాయితీకి నిలువుటద్దం మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ గెలుపు నల్లేరు మీద బండి లాంటిదని, మెజార్టీ కోసం వేచి చూస్తున్నామని నియోజకవర్గ ఓటర్లు అత్యధిక మెజార్టీతో గెలిపించి తీరుతారని తెలిపారు.నియోజకవర్గ అభివృద్ధి ,యువతకు ఉద్యోగాలు సి. ఏం రమేష్ వలనే సాధ్యం అవుతాయని ప్రజలు తెలుసుకొని నేడు మంచి మెజార్టీ తో ఆయనని గెలిపించే దిశగా ఓట్లు వేశారు అని అన్నారు. అమరావతి రాష్ట్ర రాజధాని గా చంద్రబాబు చేసి చూపిస్తారని ఆయన విజనరీ,అభివృద్ధి పాలన కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు. ఉదయం నుండి జరిగిన పోలింగ్ సరళిని గమనిస్తే అత్యధికంగా ఓటర్లు కూటమి కే మొగ్గుచూపారని తెలుస్తోందని అన్నారు. రాష్ట్రంలో అవినీతి, రౌడీ రాజకీయాన్ని తరిమికొట్టాలనే పట్టుదలతో ప్రజలు మండే ఎండలను సైతం లెక్కచేయకుండా వారి ఓటు హక్కును సక్రమంగా వినియోగించు కోవడమే ఇందుకు నిదర్శనం అని తెలిపారు.

# ఓటు ద్వారానే ప్రజాస్వామ్యంఫరిడవిల్లుతుంది



**చింతపల్లి, (విశాఖ సమాచారమ్):** 18 ఏళ్ల నుండి ప్రతి వ్యక్తి ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునే హక్కు రాజ్యాంగం కల్పించిందని కిటుముల సర్పంచ్ గెమ్మేల రమణమ్మ అన్నారు. సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికలలో కిటుముల పోలింగ్ బూత్ లో ఓటు హక్కును వినియోగించుకున్న ఆమె ఆ పంచాయతీ వైకాపా నాయకుడు, ట్రైకార్ డైరెక్టర్ సుర్ల లోవరాజు, అదేవిధంగా ఓటు హక్కు వినియోగించుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు రీమల రాజేష్, తెదేపా నాయకుడు కోరాబు రామారావు, సిపిఎం నాయకుడు పాంగి ధనుంజయ్‌లతో కలిసి ప్రతినిధితో మాట్లాడుతూ భారత రాజ్యాంగం 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించిం దన్నారు. ఈ ఓటు హక్కు 18 ఏళు , నిండిన ప్రతి ఒక్కరి చేతిలో పాశుపతాస్త్రం అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో తమకు నచ్చిన వ్యక్తిని ఎన్నుకొని, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకునే అవకాశం ఉందని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు.


మెగా బ్రాహ్మణ వివాహ వేదిక

తెలుగు బ్రాహ్మణ వధూవరుల

వివాహ పరిచయ కార్యక్రమం

విశాఖ సమాచారమ్ దినపత్రిక కార్యాలయం

9-3-16, పిఠాపురం కోలనీ, (కృష్ణా కాలేజ్ జంక్షన్, మెయిన్‌రోడ్డు) విశాఖపట్నం-530003



తేది : 26-05-2024, (ఆదివారం)

సమయం : మధ్యాహ్నం గం. 3.00 ల నుండి సాయంత్రం గం. 5.00 వరకు.

శ్రీకాకుళం నుండి విజయవాడ వరకు,
హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై,
బెంగుళూరు, పూణే వంటి ప్రముఖ
నగరాలలో పనిచేస్తున్న సుమారు
500 మంది వధూవరుల వివరములతో...

రిజిస్ట్రేషన్ మరియు వివరముల కొరకు

జనహిత మ్యాట్రిమొనీ

:9393949345, 8074541283

Compli


VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Parawada : Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Araku : Cell: 94401 84106,
VSP : 94937 77390, 7382585777. Arilova : 90149 11305 Maddilapalem : 99084 24231, Yelamanchili : 9441356676